జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
NIZAMABAD EDITION
నిజామాబాద్ సోమవారం 20 జూలై 2026 సంపుటి : 16 సంచిక : 162 పేజీలు : 8 వెల : 1/- RNI No. TELTEL/2010/35558

శ్రీ పరాభవ నామ సంవత్సరం, ఆషాఢ మాసం, గ్రీష్మ ఋతువు, దక్షిణాయణం సూర్యోదయం: 5:36 । సూర్యాస్తమయం: 6:31 చంద్రోదయం: 11:01 । చంద్రాస్తమయం: 11:06 తిథి: శుద్ధ షష్ఠి ఉ. 7:05 వరకు, తదుపరి సప్తమి నక్షత్రం: హస్త రా. 11:06 వరకు, తదుపరి చిత్త యోగం: శివం రా. 11:11 వరకు, తదుపరి సిద్ధం కరణం: తైతిల ఉ. 7:05 వరకు, తదుపరి గరజి రా. 7:04 వరకు, తదుపరి వణిజ

Published from : NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

# బోసిపోతున్న వరద కాలువ!

- రోజురోజుకూ తగ్గిపోతున్న నీరు
- ఆందోళనలో ఆయకట్టు రైతులు
- రివర్స్ పంపింగ్ ద్వారా నీరందించాలని వేడుకోలు



మోర్తాడ్

వరుణుడు కరుణించకపోవడం, మరోవైపు జల వనరులు సమృద్ధిగా లేకపోవడంతో వానాకాలం సాగుపై రైతులు ఆందోళన చెందుతున్నారు.వర్షాలు కురుస్తాయన్న ధీమాతో ఇప్పటికే తుకాలు వేసి, మక్కజొన్న, పసుపు సాగుచేస్తున్న రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. రైతుల పరిస్థితి ఇలా ఉంటే ఎస్సారెస్పీ వరద కాలువలో రోజురోజుకూ నీరు తగ్గిపోతుండడం ఆందోళనకు గురిచేస్తున్నది. మోర్తాడ్ మండలం గాండ్లపేట్ వద్ద గండి పడిన తర్వాత ఇప్పటి వరకు వరదకాలువకు ఎస్సారెస్పీ నుంచి నీటిని విడుదల చేయలేదు. అయితే గండి పడిన ప్రదేశంలో మరమ్మతులు పూర్తయిన నేపథ్యంలో వరదకాలువకు నీటిని వదలాలనే డిమాండ్లు వినిపిస్తున్నాయి. బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి ఆదేశాలతో యాసంగి పంటల కోసం వరద కాలువకు రివర్స్‌పంపిగ్ ద్వారా మూడు సార్లు నీటిని విడుదల చేశారు. జనవరిలో రెండుసార్లు, మార్చిలో ఒకసారి రివర్స్‌పంపింగ్ ద్వారా వరద కాలువకు నీళ్లను వదలడంతో రైతులు గాండ్లపేట్ సమీపంలో మట్టికట్ట నిర్మించుకుని ఒడిసిపట్టుకున్నారు. అప్పుడు వరదకాలువలోకి వచ్చిన నీరంతా వర్షాలు కురవని కారణంగా మాయమవుతుండడంతో మరోసారి రివర్స్‌పంపింగ్ ద్వారా వరద కాలువకు నీటిని తరలించాలని రైతులు కోరుతున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో వరదకాలువకు నీరు తెప్పిస్తేనే వానాకాలం పంటలు గట్టెక్కుతాయని అంటున్నారు.

## దేవునిపల్లి 10వ వార్డు సీతారామ్ నగర్ కాలనీలో ముత్యాల పోచమ్మ అమ్మవారికి
# బోనాల సమర్పణ



దేవునిపల్లి 10వ వార్డులోని సీతారామ్ నగర్ కాలనీలో ఆషాఢ మాస బోనాల పండుగను పురస్కరించుకుని ముత్యాల పోచమ్మ అమ్మవారికి కాలనీవాసులు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా బోనాలు సమర్పించారు. సంప్రదాయబద్ధంగా మహిళలు బోనాలు మోసుకొని అమ్మవారి ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. డప్పు వాయిద్యాలు, భక్తిగీతాలు, జై పోచమ్మ నినాదాల మధ్య కాలనీ అంతా ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది. ఈ సందర్భంగా అమ్మవారికి పసుపు, కుంకుమ, పూలతో ప్రత్యేక అలంకరణలు చేసి, నైవేద్యాలు సమర్పించి గ్రామం, కాలనీ ప్రజలు సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, పాడిపంటల సమృద్ధి, కుటుంబాల అభివృద్ధి కలగాలని భక్తులు ప్రార్థించారు.

# బహుజనులకు బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ శత్రువులు

- రిజర్వేషన్ల వ్యతిరేక పార్టీలను ఓడించాలి
- మాయావతి నాయకత్వంలో బహుజన రాజ్య సాధనకు పోరాటం
- యువత పెద్ద ఎత్తున హాజరుకావాలని పిలుపు
- 26న కామారెడ్డిలో రిజర్వేషన్ దినోత్సవ సభ



# జాడలేని వానలు.. ఎండుతున్న పంటలు
## దిగాలు చెందుతున్న కర్షకులు



కార్తెలు కరిగి పోతున్నాయి.. వానలు ముఖం చాటేశాయి. ఎండలు దంచుతుంటే పంటలు ఎండుతున్నాయి. కాలం కలిసి రాకపోవడంతో రైతులకు కన్నీళ్లే దిక్కయ్యాయి. తీవ్ర వర్షాభావ పరిస్థితులతో అన్నదాతలు తల్లడిల్లిపోతున్నారు. సాగునీరు లేక దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. చుక్కనీరు లేక చెరువులు, కుంటలు వెలవెలబోతుండగా, భూగర్భ జలాలు అడుగంటి బోర్లు ఎత్తి పోతున్నాయి. దీంతో నీళ్ల లేక పంటలు నేలచూపులు చూస్తున్నాయి. ఉమ్మడి జిల్లా రైతులు ఎప్పటిలాగే వర్షాలను నమ్ముకుని పంటలు సాగు చేశారు. అయితే, ఈసారి ఎల్‌నినో రూపంలో వచ్చిన పిడుగు కర్షకుల ఆశలను చిదిమేస్తున్నది. వానాకాలం ప్రారంభమై నెలన్నర దాటుతున్నా వానలు కురవక పోవడంతో ఆందోళనకు లోనవుతున్నారు. కండ్ల ముందే పంటలు ఎండుతుండడంతో దిగాలు చెందుతున్నారు. వరి, మక్క, సోయా, పసుపు, పత్తి, కంది తదితర పంటలు నీరందకు నేలచూపులు చూస్తున్నాయి. తొలకరి చినుకులు పలుకరించడంతో రైతులు ఉత్సాహంగా విత్తనాలు వేశారు. కొద్దిపాటి వానలతో మక్క, సోయా, పత్తి మొలకెత్తాయి. అయితే, 20 రోజులుగా చినుకు జాడ లేకపోవడం, భూమిలో తేమ శాతం తగ్గడం, ఎండలు దంచికొడుతుండడంతో మొక్కలు వాడిపోతున్నాయి. ఒక్క పోతంగల్ మండలంలోనే 4 వేల ఎకరాల్లో సోయా సాగు చేయగా, నీటి వసతి లేక నేలచూపులు చూస్తున్నాయి.

# దేవునిపల్లి 10వ వార్డు సీతారామ్ నగర్ కాలనీలో
# ముత్యాల పోచమ్మ అమ్మవారికి బోనాల సమర్పణ





**కామారెడ్డి ప్రతినిధి జూలై 19 ప్రజా జ్యోతి** దేవునిపల్లి 10వ వార్డులోని సీతారామ్ నగర్ కాలనీలో ఆషాఢ మాస బోనాల పండుగను పురస్కరించుకుని ముత్యాల పోచమ్మ అమ్మవారికి కాలనీవాసులు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా బోనాలు సమర్పించారు. సంప్రదాయబద్ధంగా మహిళలు బోనాలు మోసుకొని అమ్మవారి ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. డప్పు వాయిద్యాలు, భక్తిగీతాలు, జై పోచమ్మ నినాదాల మధ్య కాలనీ అంతా ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది. ఈ సందర్భంగా అమ్మవారికి పసుపు, కుంకుమ, పూలతో ప్రత్యేక అలంకరణలు చేసి, నైవేద్యాలు సమర్పించి గ్రామం, కాలనీ ప్రజలు సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, పాడిపంటల సమృద్ధి, కుటుంబాల అభివృద్ధి కలగాలని భక్తులు ప్రార్థించారు. చిన్నారులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. కాలనీ అధ్యక్షులు లచ్చయ్య పటేల్, కార్యదర్శి స్వామి గౌడ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కాలనీవాసుల సహకారంతో బోనాల వేడుకలను ఐకమత్యంతో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో సోదరభావాన్ని, సామాజిక ఐక్యతను మరింత బలోపేతం చేస్తాయని అన్నారు.

ఈ కార్యక్రమంలో కాలనీ సభ్యులు విష్ణు, రమేష్, వడ్ల రాములు, తిరుపతి, నరేష్, శ్రీనివాస్, రవీందర్ రావు, కిషన్ రావు, కృష్ణస్వామితో పాటు మహిళలు, యువత, పెద్దలు, కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ బోనాల ఉత్సవం కాలనీలో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపి అందరినీ ఆకట్టుకుంది.

# చిన్న మల్లారెడ్డిలో ఆదర్శ పూర్వ విద్యార్థుల కమిటీ సభ్యత్వ నమోదు

**గ్రామాభివృద్ధి ప్రభుత్వ పాఠశాల బలోపేతమే లక్ష్యం..**

**దేశ విదేశాల్లోని పూర్వ విద్యార్థులందరినీ ఒకే వేదికపైకి తీసుకురావడమే సంకల్పం**




**కామారెడ్డి ప్రతినిధి, జూలై 19 (ప్రజా జ్యోతి):** కామారెడ్డి మండలం చిన్న మల్లారెడ్డి గ్రామంలో ఆదర్శ పూర్వ విద్యార్థుల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన సమావేశం గ్రామ చరిత్రలో మరో మైలురాయిగా నిలిచింది. గ్రామాభివృద్ధి, ప్రభుత్వ పాఠశాల బలోపేతం, విద్యార్థుల సమగ్ర అభివృద్ధి, సామాజిక సేవా కార్యక్రమాల్లో పూర్వ విద్యార్థులను భాగస్వాములను చేయాలనే మహోన్నత లక్ష్యంతో కమిటీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. కార్యక్రమానికి గ్రామంలోని పూర్వ విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువకులు పెద్ద సంఖ్యలో హాజరై సభ్యత్వ నమోదు కార్యక్రమానికి విశేష స్పందన తెలిపారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ బీమాయల లక్ష్మీరాజు, ఉపసర్పంచ్ కమ్మరి స్వప్న--లక్ష్మీనారాయణ, కమిటీ మాజీ అధ్యక్షుడు దొడ్ల బాలయ్య, మాజీ సర్పంచ్ రామగౌడ్, మాజీ ఎంపీటీసీ గంగాధర్ రావు,కమ్మరి శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరై సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ "పూర్వ విద్యార్థులకు పునాదిగా -- నేటి ఆదర్శ విద్యార్థులకు ఆచరణీయంగా" అనే నినాదంతో కమిటీ ముందుకు సాగుతోందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివి నేడు వివిధ రంగాల్లో ఉన్నత స్థానాలకు చేరుకున్న ప్రతి పూర్వ విద్యార్థి తనకు విద్యాబుద్ధులు నేర్పిన పాఠశాల అభివృద్ధికి, జన్మభూమి పురోగతికి తన వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. గ్రామం అభివృద్ధి చెందితేనే భవిష్యత్ తరాలకు మెరుగైన అవకాశాలు లభిస్తాయని, అందుకే ప్రతి ఒక్కరూ కమిటీతో కలిసి సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని కోరారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అత్యుత్తమ విద్యా వాతావరణం కల్పించడం, తరగతి గదుల అభివృద్ధి, డిజిటల్ విద్యా సదుపాయాలు ఏర్పాటు చేయడం, గ్రంథాలయాన్ని ఆధునీకరించడం, క్రీడా సామగ్రి అందించడం, ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించడం, పేద విద్యార్థులకు విద్యా సహాయం అందించడం, పోటీ పరీక్షలకు ఉచిత మార్గదర్శకత్వం కల్పించడం, కెరీర్ కౌన్సెలింగ్ నిర్వహించడం, పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటడం, ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం, గ్రామ పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టడం వంటి అనేక సేవా కార్యక్రమాలను కమిటీ ద్వారా అమలు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా గ్రామం కోసం నిరంతరం తపిస్తూ, పట్టణంలో నివసిస్తున్నప్పటికీ తన పుట్టిన ఊరిపై అపారమైన ప్రేమాభిమానాలు చూపిస్తూ గ్రామాభివృద్ధికి, ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి విలువైన సూచనలు, సలహాలు అందిస్తూ కమిటీకి అండగా నిలుస్తున్న తిరుకోవెల సత్తయ్య సార్, రఘు చారి సార్, నర్సింలు సార్లను కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించి ప్రత్యేకంగా అభినందించారు. అలాగే పూర్వ విద్యార్థుల సంఘానికి పునాది వేసి, నేటి కమిటీ ఏర్పాటుకు మార్గదర్శకుడిగా నిలిచిన దొడ్ల బాలయ్య సేవలను కొనియాడుతూ ఆయన చేసిన కృషిని గుర్తు చేశారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో తొలి సభ్యత్వాలను తిరుకోవెల సత్తయ్య, రఘు చారి, నర్సింలు, దొడ్ల బాలయ్యలకు అందజేశారు. సభ్యత్వ రుసుముగా రూ.50 చొప్పున చెల్లించి వారు సభ్యత్వ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. సభ్యత్వం స్వీకరించిన ప్రతి ఒక్కరికీ కమిటీ తరపున కృతజ్ఞతలు తెలియజేస్తూ, గ్రామంలోని ప్రతి పూర్వ విద్యార్థి సభ్యత్వం స్వీకరించాలని పిలుపునిచ్చారు. రానున్న రోజుల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా నిర్వహించి రాష్ట్రవ్యాప్తంగా, దేశవ్యాప్తంగా, విదేశాల్లో నివసిస్తున్న చిన్న మల్లారెడ్డి గ్రామ పూర్వ విద్యార్థులను ఒకే వేదికపైకి తీసుకువచ్చి గ్రామాభివృద్ధికి వారి సేవలను వినియోగించుకుంటామని కమిటీ సభ్యులు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలను అన్ని విధాలుగా ఆదర్శ విద్యాలయంగా తీర్చిదిద్దడంతో పాటు గ్రామాన్ని విద్య, సేవ, సామాజిక అభివృద్ధి రంగాల్లో ఆదర్శ గ్రామంగా నిలబెట్టేందుకు సమిష్టిగా కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామగౌడ్, మాజీ ఎంపీటీసీ గంగాధర్ రావు, కమ్మరి శ్రీనివాస్, కమిటీ అధ్యక్షుడు వెంకటచలం, కార్యదర్శి లక్ష్మిరెడ్డి, కోశాధికారి బాణాల సురేష్, కమిటీ సభ్యులు, పూర్వ విద్యార్థులు, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# బహుజనులకు బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ శత్రువులు





**రిజర్వేషన్ల వ్యతిరేక పార్టీలను ఓడించాలి**

**మాయావతి నాయకత్వంలో బహుజన రాజ్య సాధనకు పోరాటం**

**యువత పెద్ద ఎత్తున హాజరుకావాలని పిలుపు**

**26న కామారెడ్డిలో రిజర్వేషన్ దినోత్సవ సభ**

**బిచ్కుంద 19 జులై (ప్రజాజ్యోతి )** బహుజనులకు బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలే బద్ధ శత్రువులని బీఎస్పీ జోన్ ఇంచార్జ్ అడ్వకేట్ నిషాని రామచంద్రం అన్నారు. రానున్న ఎన్నికల్లో ఈ మూడు పార్టీలను ఓడించాలని పిలుపునిచ్చారు. జహీరాబాద్ పార్లమెంట్ పరిధి ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీజేపీ, కాంగ్రెస్ రెండూ రిజర్వేషన్ల వ్యతిరేక పార్టీలని, బీసీల అభివృద్ధి కుంటుపడడానికి కారణమని విమర్శించారు. ఈ నెల 26న కామారెడ్డిలో జరిగే ఛత్రపతి సాహూజీ మహారాజ్ రిజర్వేషన్ దినోత్సవ సభకు వేలాదిగా హాజరుకావాలని యువతకు పిలుపునిచ్చారు. బెహన్ మాయావతి నాయకత్వంలో తెలంగాణలో బహుజన రాజ్యం సాధించేందుకు పోరాడాలని కోరారు. ఈ సమావేశంలో జోన్ ఇంచార్జ్ గైని గంగాధర్, పార్లమెంట్ ఇంచార్జ్ ఉబ్బిత్ వార్ రోహిదాస్, జిల్లా అధ్యక్షులు మాలోత్ హరిలాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రెంజల్ లో ఘనంగా బోనాలు.



**రెంజల్, జులై 19(ప్రజాజ్యోతి ):** రెంజల్ మండల కేంద్రంలో కులాలకు అతీతంగా గ్రామంలో ఘనంగా బోనాల పండగ జరుపుకున్నారు.ఆదివారం గ్రామానికి ముఖ్య దేవతగా కొలుచుకునే పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట చేపట్టి పదవ వార్షికోత్సవ సందర్భంగా కులాలకు అతీతంగా ఆనవాయితీగా చేపట్టే కార్యక్రమంలో భాగంగా మహిళలు పోచమ్మ తల్లి మందిరంలో ఓడి బియ్యం , సారేలతో, మొక్కులు తీర్చుకొని డప్పు చప్పుల్లా మధ్య ఆటపాటలతో నృత్యాలు ఆలపించి అంగరంగ వైభవంగా పోచమ్మ తల్లి సన్నిధి చేరుకొని మొక్కలు సమర్పించి పిల్ల పాపలు, పాడిపంటలు, అష్ట ఐశ్వర్యాలు, సుఖసంతోషాలతో ఉండేవిధంగా దీవించాలని గ్రామ మొదటి దేవత పోచమ్మ తల్లిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తిరుపతి లలితబుజ్జి గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, ఆయా కులాల సంఘ సభ్యులు , మహిళలు ,గ్రామస్తులు ,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుడే విద్యార్థులకు ప్రేరణ.

**– పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో వక్తలు**



**రెంజల్, జులై 19(ప్రజాజ్యోతి ):** పాఠశాల దశలో విద్యార్థులకు బోధించిన ఉపాధ్యాయుడు దశాబ్దాల కాలం గడిచినప్పటికీ ప్రేరణగానే నిలబడతాడు అని తెలియజేయడానికి ఆదివారం రెంజల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం మరొక మారు స్పష్టీకరించింది. 1979- 80వ విద్య సంవత్సరం లో పదవ తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆనందోత్సాహాల నడుమ అద్భుతంగా జరిగింది. నాలుగున్నర దశాబ్దాల తరువాత సుమారు 60 సంవత్సరాలు దాటిన వారంతా ఒకచోటకు చేరి నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఆనాటి ఉపాధ్యాయులను గౌరవ మర్యాదలతో సత్కరించడం సమాజంలో ఉపాధ్యాయుని పాత్ర ఇనుమునింపజేసింది. ముందుగా పాఠశాల ప్రాంగణంలోని సరస్వతీ మాత విగ్రహానికి ఉపాధ్యాయులు అందర్నీ మంగళ వాయిద్యాలతో తీసుకొని వచ్చి పూల వర్షం నడుమ సరస్వతీ మాతకు పూజ చేసి తదనంతరం కార్యక్రమాన్ని నిర్వహించారు. సమావేశానికి ప్రస్తుత పాఠశాల ప్రధాన అధ్యాపకులు మరియు ఆ పాఠశాల పూర్వ విద్యార్థి ఆంజనేయులు అధ్యక్షత వహించగా విజయానందరావు, లక్ష్మీకాంత చారి, మధు కృష్ణ , రెడ్డి ప్రకాష్ మరియు దారం గంగాధర్ తదితర ఉపాధ్యాయులని సభా వేదికపై తీసుకువచ్చి కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా దీపారాధన తదితర కార్యక్రమాలను అనంతరం గతించిన ఉపాధ్యాయులు విద్యార్థులకు నివాళులర్పిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. సీనియర్ ఉపాధ్యాయుడైన విజయానందరావు మాట్లాడుతూ ఉపాధ్యాయుడు ఎల్లవేళలా విద్యార్థులకు ప్రేరణగానే ఉంటాడు అని అనడానికి ఈ సమావేశం రుజువు చేస్తుందని 40 సంవత్సరాలకు పూర్వం చదువు చెప్పిన ఉపాధ్యాయులను సత్కరించడం ద్వారా వారిలో ఉత్సాహాన్ని నింపారని విద్యార్థులను కొనియాడారు. విచిత్రమైన సంఘటన ఏంటంటే ఈ నలభై ఆరు సంవత్సరాల లో చాలామంది విద్యార్థులు ఒకరినొకరు కలుసుకోనప్పటికీ ఈ సమావేశం కారణంగా కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేవు. ప్రతి ఒక్కరూ నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ 60 సంవత్సరాల పైబడిన వయసులో కూడా పదవ తరగతి విద్యార్థుల లాగే ప్రవర్తించడం వారిలో ఉన్న వినయ విధేయతలు ఉట్టిపడ్డాయి. ఈ ఆత్మీయ సమ్మేళనం అటు ఉపాధ్యాయులను ఇటు విద్యార్థులను ఉత్సాహపరిచింది. ఈ కార్యక్రమాన్ని నిర్వహణకు కృషిచేసిన నాటి విద్యార్థులు స్నేహ సొసైటీ కార్యదర్శి సిద్దయ్య, సుదర్శన్ రాజ్ , గంగాధర్ గౌడ్ మరియు బాలాచారి తదితరులును ఆనాటి మిత్రులందరూ అభినందించారు. ఉపాధ్యాయులను సత్కరించడంతోపాటు విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

# రేపటి నుంచి ఎస్జీటీ ఉపాధ్యాయులకు ఆరు రోజుల శిక్షణ

**కామారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహణ**

**రెండు విడతలుగా శిక్షణ**

**ఉన్నత పాఠశాలల ఎస్జీటీలు తొలి విడతలోనే హాజరు కావాలి**

**కామారెడ్డి ప్రతినిధి, జూలై 19:** ప్రజా జ్యోతి కామారెడ్డి మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న ఎస్జీటీ (సెకండరీ గ్రేడ్ టీచర్) ఉపాధ్యాయులకు ఈ నెల 20వ తేదీ నుంచి 25వ తేదీ వరకు ఆరు రోజులపాటు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి (ఎంఈఓ) కార్యాలయం తెలిపింది. ఈ శిక్షణను కామారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఉపాధ్యాయులకు బోధనా నైపుణ్యాల పెంపు, విద్యార్థుల అభ్యాస ఫలితాల మెరుగుదల, నూతన బోధనా విధానాలు, పాఠ్యాంశాల సమర్థ అమలు తదితర అంశాలపై శిక్షణ అందించనున్నట్లు అధికారులు తెలిపారు. పాఠశాలల్లో బోధనకు అంతరాయం కలగకుండా ఉండేందుకు శిక్షణను రెండు స్పెల్‌లుగా నిర్వహిస్తున్నారు. మొదటి స్పెల్‌లో ఈ నెల 20, 21, 22 తేదీల్లో, రెండవ స్పెల్‌లో 23, 24, 25 తేదీల్లో శిక్షణ జరుగుతుంది. ప్రతి పాఠశాలలో పనిచేస్తున్న ఎస్జీటీ ఉపాధ్యాయుల్లో సగం మంది మొదటి స్పెల్‌కు, మిగిలిన సగం మంది రెండవ స్పెల్‌కు తప్పనిసరిగా హాజరయ్యేలా ప్రధానోపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అయితే ఉన్నత పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న ఎస్జీటీ ఉపాధ్యాయులందరూ తప్పనిసరిగా మొదటి స్పెల్ (20, 21, 22 తేదీలు) లోనే శిక్షణకు హాజరు కావాలని ఎంఈఓ స్పష్టం చేశారు.

ఈ మేరకు అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సంబంధిత ఉపాధ్యాయులకు వెంటనే సమాచారం అందించి, శిక్షణకు ఎలాంటి ఆటంకం లేకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని కామారెడ్డి మండల విద్యాధికారి (ఎంఈఓ) సూచించారు. ఈ శిక్షణ ద్వారా ఉపాధ్యాయుల బోధనా సామర్థ్యం మరింత మెరుగుపడి, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంలో దోహదపడుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# కమలానికి ట్రబుల షూటర్ కావలెను



**హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయ చిత్రపటంపై కమలం పార్టీ వేగంగా విస్తరిస్తోంది. గత కొన్ని ఎన్నికల సరళిని గమనిస్తే బీజేపీ ఓటు బ్యాంకు, సీట్ల సంఖ్య క్రమంగా పెరుగుతూ వస్తున్నాయి. ఒకప్పుడు నామమాత్రపు ఉనికికే పరిమితమైన పార్టీ, నేడు 8 పార్లమెంటు స్థానాలను గెలుచుకునే స్థాయికి చేరిందంటే రాష్ట్రంలో ఆ పార్టీ ప్రాభవం ఎంతలా పెరిగిందో అర్థం చేసుకోవచ్చు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనలను చూసిన తెలంగాణ ఓటర్లు? కేంద్రంలో మోదీ నాయకత్వాన్ని, పార్టీ అందిస్తున్న హిందుత్వ నినాదాన్ని నమ్మి ప్రత్యామ్నాయంగా బీజేపీ వైపు మొగ్గు చూపుతున్నారు. అయితే, ఇంత సానుకూల వాతావరణం ఉన్నా, రేపటి ఎన్నికల్లో అధికారం హస్తగతం చేసుకోవాలనే బీజేపీ కల నిజమవ్వడానికి ఒక పెద్ద అడ్డంకి పదే పదే తెరపైకి వస్తోంది. అదే? సమర్థవంతమైన, రాష్ట్ర స్థాయి 'మాస్ లీడర్' లేకపోవడం.ప్రస్తుతం తెలంగాణ బీజేపీలో ఓటు బ్యాంకు పెరుగుతున్న మాట వాస్తవమే అయినా, దానిని క్షేత్రస్థాయిలో ఓట్లుగా మార్చి పోలింగ్ బూత్ వరకు నడిపించే బలమైన వ్యూహకర్త, ప్రజాకర్షక నాయకుడు కరవయ్యారు. ప్రత్యర్థి పార్టీలను గమనిస్తే? కాంగ్రెస్‌కు రేవంత్ రెడ్డి లాంటి దూకుడున్న మాస్ లీడర్ ఉన్నారు. బీఆర్ఎస్ వైపు చూస్తే కేసీఆర్ చరిష్మాతో పాటు కేటీఆర్, హరీశ్ రావు లాంటి వాగ్ధాటి, జనాలను ఆకట్టుకునే నేతలున్నారు. కానీ బీజేపీలో మైకు పడితే జనాలను తనవైపు తిప్పుకుని, అధికార పీఠం వైపు నడిపించగల అగ్రనేత ఎవరనే ప్రశ్నకు సమాధానం దొరకడం లేదు.ప్రస్తుతానికి రాష్ట్రంలో ఉన్న కిషన్ రెడ్డి లాంటి సీనియర్ నేతలు సౌమ్యులుగా ముద్రపడ్డారు. క్లిష్టమైన రాజకీయ పోరాటాల్లో ఇలాంటి సౌమ్యత పార్టీని దూకుడుగా ముందుకు తీసుకెళ్లలేకపోతోంది. మరోవైపు బండి సంజయ్ మాటలు, లక్ష్మణ్ లాంటి నేతల ఉపన్యాసాలు రాష్ట్రవ్యాప్తంగా ఓటర్లను పూర్తి స్థాయిలో సమ్మోహన పరచలేకపోతున్నాయి. కొన్ని నియోజకవర్గాల్లో మాత్రమే స్థానిక నేతలు బలంగా ఉన్నారు. దాదాపు 30 స్థానాల్లో మినహా, మిగిలిన చోట్ల కేవలం నరేంద్ర మోదీ ముఖాన్ని చూసి లేదా పార్టీ సిద్ధాంతాన్ని చూసి ఓట్లేయాల్సిన పరిస్థితి ఉంది.పట్టణ ప్రాంతాల్లో మోదీ ఇమేజ్ పనిచేస్తున్నప్పటికీ, గ్రామీణ ప్రాంతాల్లో మాత్రం స్థానిక నాయకత్వ బలం, ప్రజల్లో నిరంతరం ఉండే మాస్ లీడర్ చరిష్మా మాత్రమే ఓట్లను రాల్చగలవు. ఈ బలహీనతను పసిగట్టే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లాంటి ప్రత్యర్థి నేతలు ఢిల్లీ వేదికగా సైతం "తెలంగాణలో బీజేపీకి అధికారంలోకి వచ్చే అవకాశమే లేదు" అని ధీమాగా సవాల్ విసరగలుగుతున్నారు. ఓటు బ్యాంకు ఉన్నా, దానికి సరైన దిశా నిర్దేశం చేసే నాయకత్వం లేకపోతే ఎన్నికల రేసులో వెనుకబడక తప్పదనే విషయం కమలనాథులకు అర్థమవుతోంది.ఈ నేపథ్యంలోనే బీజేపీ జాతీయ అధిష్టానం ఇప్పుడు తెలంగాణపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలుస్తోంది.కేవలం కేంద్ర ప్రభుత్వ పథకాలు, మోదీ ఇమేజ్‌పైనే ఆధారపడకుండా? తెలంగాణ మట్టి వాసన తెలిసిన, దూకుడుగా ఉంటూ ప్రజలను ఉర్రూతలూగించగల ఒక సమర్థవంతమైన 'మాస్ లీడర్' కోసం అధిష్టానం వేట మొదలుపెట్టింది. లీడర్షిప్ లోపాన్ని సవరించుకుంటేనేవచ్చే ఎన్నికల్లో అధికారం సాధించడం సాధ్యమవుతుందని అటు పార్టీ శ్రేణులు, ఇటు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ నాయకత్వ లోటును బీజేపీ ఎంత త్వరగా భర్తీ చేస్తుందనే దానిపైనే ఆ పార్టీ తెలంగాణ భవిష్యత్తు ఆధారపడి ఉంది.

# నీటి ఇబ్బందులు రాకుండా చూడాలి

**పకడ్బందీ ప్రణాళికలు తయారు చేయాలి**

**ప్రతి ఎమ్మెల్యేకు రూ.కోటి నిధులు కేటాయించాలి**

**మంత్రులను కోరిన కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్**



**కరీంనగర్ :** ఎల్‌నినో నేపథ్యంలో ఉమ్మడి జిల్లాలో నీటి ఇబ్బందులు రాకుండా చూడాలని కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ సూచించారు. తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రతి ఎమ్మెల్యేకు రూ.కోటి నిధులను డిస్ట్రిక్ట్ మినరల్ ఫౌండేషన్ ట్రస్ట్ నుంచి కేటాయించాలని, ఈ నిధులు తాగునీటికి మాత్రమే వినియోగించేలా కలెక్టర్లకు ఆదేశాలివ్వాలని కోరారు. ఎల్‌నినో నేపథ్యంలో అవసరమైన ప్రణాళికలు రూపొందించేందుకు గాను ఆదివారం కరీంనగర్ కలెక్టరేట్‌లో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, విప్‌లు, ఎమ్మెల్యేలు, ఉమ్మడి జిల్లా అధికారులతో కలిసి వ్యవసాయశాఖ మంత్రి, కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే గంగుల ప్రస్తావించారు. ప్రభుత్వం చేపట్టాల్సిన చర్యలపై పలు కీలక సూచనలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. ఎల్‌నినో ప్రభావంతో సాగునీటి సమస్యలు తీవ్రమవుతున్నాయని, రైతులను ఆదుకునేందుకు పంటల బీమా సౌకర్యం కల్పించాలని, ప్రీమియం చెల్లించాలని డిమాండ్ చేశారు. భూగర్భ జలాలు అడుగంటుతున్న నేపథ్యంలో అధికారులు ముందస్తు ప్రణాళికతో పనిచేసేలా చర్యలు చేపట్టాలని, తాగునీటి సరఫరా, నీటి వనరుల పరిరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. సబ్సిడీపై విత్తనాలు అందించడంతోపాటు తక్కువ నీటితో సాగుకు ఉపయోగపడే డ్రిప్ ఇరిగేషన్ పథకాన్ని అమలు చేస్తే రైతులు ప్రత్యామ్నాయ పంటలవైపు దృష్టి సారిస్తారని చెప్పారు. వర్షాభావ పరిస్థితులతో వైరల్ ఫీవర్లు పెరిగే ప్రమాదముందని, వైద్య ఆరోగ్య శాఖ అప్రమత్తంగా ఉండాలని, దవాఖానల్లో మందులు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉంచేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ప్రజలకు తాగునీరు, ఆరోగ్యం, రైతులకు సాగు భరోసా అందించడమే ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వ ప్రథమ కర్తవ్యంగా భావిస్తే ఎల్‌నినోను ఎదుర్కోవచ్చని చెప్పారు.

**కన్నెపల్లి మోటర్లు ఆన్ చేయాలి**

**కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**

వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం మొండిపట్టు వీడాలని, కన్నెపల్లి పంప్‌హౌస్‌లో మోటర్లు ఆన్ చేసి వృథాగా పోతున్న నీటిని ఎత్తిపోయాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల డిమాండ్ చేశారు. వరదకాలువ, కాకతీయ కెనాల్‌లో నీటి ప్రవాహాన్ని పునరుద్ధరించి రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి జిల్లా సమీక్ష సమావేశంలో పలు సూచనలు చేశారు. ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు పూర్తిగా అడుగంటాయని, ముమ్మందు సాగునీటి సమస్య మరింత తీవ్రమయ్యే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేశారు. రైతుల ప్రయోజనాల దృష్ట్యా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. నీటి విడుదలలో జాప్యం జరిగితే పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వినియోగిస్తూ, సాగు ప్రాంతాలకు నీరు చేరేలా సమగ్ర కార్యాచరణ చేపట్టాలని సూచించారు.

# కాంగ్రెస్ తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టండి

**ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టండి**

**మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పిలుపు**

**బీఆర్ఎస్ ధర్మపురి సోషల్ మీడియా వారియర్స్ సమావేశానికి హాజరు**



**జగిత్యాల :** కాంగ్రెస్ సర్కారు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, చేస్తున్న తప్పుడు ప్రచారాలను సోషల్ మీడియా వేదికగా ఎండగట్టాలని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పిలుపునిచ్చారు. ఎన్నికల హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని, ఆ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి సోషల్ మీడియా ద్వారా తప్పుడు ప్రచారాలు చేస్తున్నదని మండిపడ్డారు. అధికారంలో ఉన్నా.. లేకపో యినా.. తెలంగాణ ప్రజల ప్రయోజనాలే పరమావధిగా పని చేసే ఏకైక పార్టీ బీఆర్ఎస్ అని స్పష్టం చేశారు.

జగిత్యాల జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఆదివారం పార్టీ ధర్మపురి నియోజకవర్గ సోషల్ మీడియా వారియర్స్ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. మాజీ మంత్రి కొప్పుల ముఖ్య అతిథిగా హాజరై, సోషల్ మీడియా వారియర్స్‌కు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సోషల్ మీడియా వేదిక కాంగ్రెస్ అబద్ధాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించి, నిజాలను నిలదీయాల్సిన బాధ్యత సోషల్ మీడియా వారియర్స్‌పై ఉందన్నారు. నేటి రాజకీయాల్లో సోషల్ మీడియా పాత్ర అత్యంత కీలకమైందని, ప్రతి ఒక వారియర్ ఒక డిజిటల్ సైనికుడిలా పనిచేయాలని కోరారు. జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో కొప్పుల ఈశ్వర్ జిల్లా అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ చేస్తున్న తప్పుడు ప్రచారాలను తిప్పి కొట్టాలన్నారు. కేసీఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలను పక్కన పెడుతున్నారని, మహిళలకు నెలకు రూ.2,500 ఇస్తానని చెప్పి 30 నెలల గడిచినా వాటి ఊసే లేదన్నారు. ఎల్‌నినో ప్రభావంతో సాగు, తాగునీటికి ఇబ్బంది పడుతుంటే చోద్యం చూస్తున్నారని మండిపడ్డారు. కాళేశ్వరం జలాలను ఎత్తిపోసుకునే అవకాశమున్నా కేసీఆర్‌కు ఎక్కడ పేరు వస్తుందోనని పంపులను ప్రారంభించడం లేదన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ జగిత్యాల పట్టణాధ్యక్షుడు వెంకటేశ్వరరావు, అయ్యోరి రాజేశ్, నియోజకవర్గ ముఖ్య నాయకులు, సోషల్ మీడియా వారియర్స్ పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సులో మహిళ మెడలో నుంచి మూడు తులాల బంగారు పుస్తెలతాడు చోరీ

**రద్దీని ఆసరాగా చేసుకున్న దుండగులు**

**కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు**

**కామారెడ్డి ప్రతినిధి, జూలై 19 (ప్రజాజ్యోతి ) :** రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న మహిళ మెడలో నుంచి సుమారు మూడు తులాల బంగారు పుస్తెలతాడును దుండగులు అపహరించిన ఘటన ఆదివారం చోటుచేసుకుంది. రద్దీగా ఉన్న బస్సును ఆసరాగా చేసుకుని దుండగులు చాకచక్యంగా ఈ చోరీకి పాల్పడినట్లు ప్రాథమికంగా భావిస్తున్నారు. ఈ ఘటనతో బస్సులో ప్రయాణించే మహిళల్లో భయాందోళనలు నెలకొన్నాయి. పోలీసుల కథనం ప్రకారం.. చంద్రంపేట గ్రామానికి చెందిన మారోజు పల్లవి వ్యక్తిగత పనుల నిమిత్తం వెంకటాపూర్‌కు వెళ్లేందుకు కామారెడ్డి వెళ్లే ఆర్టీసీ బస్సులో సిరిసిల్ల పాత బస్టాండ్‌లో ఎక్కారు. ఆ సమయంలో బస్సులో ప్రయాణికులు అధిక సంఖ్యలో ఉండటంతో తీవ్ర రద్దీ నెలకొంది. ఈ రద్దీని అవకాశంగా తీసుకున్న గుర్తుతెలియని దుండగులు ఆమె మెడలో ఉన్న సుమారు మూడు తులాల బంగారు పుస్తెలతాడును అత్యంత చాకచక్యంగా అపహరించినట్లు తెలుస్తోంది. బస్సు కొత్త బస్టాండ్‌కు చేరుకున్న తర్వాత మెడలో ఉన్న పుస్తెలతాడు కనిపించకపోవడంతో మారోజు పల్లవి ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. వెంటనే బస్సులో వెతికినా ఆభరణం కనిపించలేదు. దీంతో తాను చోరీకి గురైనట్లు గుర్తించి పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. బస్సులో ప్రయాణించిన ప్రయాణికుల వివరాలను సేకరిస్తున్న అధికారులు, ఘటన జరిగిన సమయంలో బస్టాండ్లు మరియు పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాల దృశ్యాలను పరిశీలిస్తున్నారు. నిందితులను త్వరలోనే గుర్తించి పట్టుకుంటామని పోలీసులు తెలిపారు. ఇటీవలి కాలంలో రద్దీగా ఉండే ఆర్టీసీ బస్సులు, బస్టాండ్లలో ఇలాంటి చోరీలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రయాణికులు, ముఖ్యంగా మహిళలు బంగారు ఆభరణాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే సమీప పోలీసులకు లేదా బస్సు సిబ్బందికి సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

## ఎల్ నినో ఎఫెక్ట్... పెరిగిన కరెంట్ బిల్లు....

## గృహజ్యోతినుంచి 4 లక్షల మంది ఔట్

**హైదరాబాద్ :** తెలంగాణలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు పేద కుటుంబాలకు గృహ్యజ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తోంది. దీంతో చాలా మంది జీరో కరెంటు బిల్లు వస్తోంది. అయితే వేసవిలో కొందరు కూలర్లు, ఏసీలు వాడడంతో 200 యూనిట్లు దాటి బిల్లు చెల్లిస్తున్నారు. వర్షాకాలం రాగానే మళ్లీ జీరో బిల్లుతో లబ్ది పొందుతున్నారు. అయితే ఈ సారి ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు కురవడం లేదు. దీంతో రైతులు ఇప్పటికే ఇబ్బంది పడుతున్నారు. తాజాగా దీని ప్రభావం గృహజ్యోతి లబ్ధిదారులపైనా పడింది. వాతావరణ వ్యత్యాసాలతో గృహజ్యోతి లబ్ధిదారులు సవాళ్లను ఎదుర్కొంటున్నారు. వర్షాకాలంలో కూడా అసాధారణ ఎండలు, ఉక్కపోత కారణంగా గృహ విద్యుత్ వినియోగం పెరగడంతో అనేక మంది లబ్ధిదారులు అర్హత కోల్పోతున్నారు.ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (టీజీఎన్‌పీడీసీఎల్)పరిధిలోనే సుమారు నాలుగు లక్షల మంది లబ్ధిదారులు పథకంతో లబ్ధి పొందలేకపోయారు. మొత్తం 26.54 లక్షల మంది నమోదైన వారిలో కేవలం 22.59 లక్షల మందికి మాత్రమే జీరో బిల్లు వచ్చింది. ఇతర విద్యుత్ సర్కిళ్లలో కూడా అనర్హుల సంఖ్య భారీగా ఉందని సమాచారం.సాధారణంగా వర్షాకాలంలో ఉష్ణోగ్రతలు తగ్గి, విద్యుత్ వినియోగం తగ్గుతుందని అంచనా. కానీ ఎల్‌నినో ప్రభావంతో ఈ సమతుల్యత దెబ్బతింటోంది. అధిక ఎండలు, ఉక్కపోత కారణంగా ఫ్యాన్లు, ఏసీలు ఎక్కువగా వాడటం వల్ల చాలా గహాల్లో విద్యుత్ వినియోగం 200 యూనిట్ల పరిమితిని అధిగమించింది. ఇది పథకం రూపొందించిన సమయంలో ఊహించని వాతావరణ పరిస్థితుల వల్ల ఏర్పడిన సవాలు.పథకం నుంచి బయటకు వచ్చిన వారికి నెలవారీ విద్యుత్ బిల్లులు వస్తాయి. తక్కువ ఆదాయ కుటుంబాలకు ఇది అదనపు ఆర్థిక భారం. జూన్ నెలలోనే లక్షలాది మంది ఈ షాక్‌ను ఎదుర్కొన్నారు. జూలై నెలలో కూడా ఇలాంటి పరిస్థితి కొనసాగే అవకాశం ఉందని అంచనాలు. దీంతో పథకం యొక్క ప్రయోజనం తగ్గిపోతూ, లబ్ధిదారుల విశ్వాసం కూడా ప్రభావితం అవుతుంది.ఈ పరిణామం కేవలం ఒక పథకానికి మాత్రమే పరిమితం కాదు. వాతావరణ మార్పులు ఇతర సంక్షేమ కార్యక్రమాలపై కూడా ప్రభావం చూపే అవకాశం ఉంది. ఈనేపథ్యంలో గృహాల్లో విద్యుత్ సామర్థ్యం గల ఉపకరణాల వాడకం, అనవసర వినియోగం తగ్గించడం వంటి అలవాట్లు ప్రోత్సహించాలి. ఇళ్లలో ఇన్సులేషన్, ఎనర్జీ ఎఫిషియెంట్ ఫ్యాన్లు వంటి చర్యలు తీసుకోవాలి. వాతావరణ పరిస్థితులను బట్టి పరిమితులను సర్దుబాటు చేయడం లేదా అదనపు మద్దతు ఇవ్వడం గురించి ఆలోచించాలి.మొత్తంమీద, ఎల్‌నినో సంక్షేమ పథకాలను ప్రభావితం చేస్తోంది. ప్రభుత్వం, విద్యుత్ సంస్థలు, ప్రజలు కలిసి ఈ సవాళ్లను ఎదుర్కోవడం ద్వారా మాత్రమే లబ్ధిదారులకు ఉపశమనం కలుగుతుంది.

## జూన్‌లో 10.27 మీటర్ల లోతులో నీరు

**వర్షాలు కురువక పెరగని భూగర్భ జలమట్టం**

**సాగు, తాగునీటికి ఇబ్బందులు ఏర్పడే ప్రమాదం**



**ఆదిలాబాద్ :** ఆదిలాబాద్ జిల్లాలో వానలు లేక రైతులు ఇబ్బందులు పడుతుండగా, భూగర్భజలాలు పెరగడం లేదు. వర్షాకాలం ప్రారంభమై 40 రోజులు గడుస్తున్నా వాన జాడలేకపోవడంతో ఎండకాలం మేలో భూగర్భ జలమట్టం 9.78 మీటర్లు ఉండగా జూన్‌లో మరింత పడిపోయి 10.27 మీటర్లకు చేరాయి. గతేడాది జూన్‌లో 9.07 మీటర్లుగా ఉన్న నీటిమట్టం వర్షాలు పడకపోవడంతో 1.20 మీటర్ల లోతుకు పడిపోయింది. అంతే లోతులో ఉన్నాయి.మిఖజూం ఆదిలాబాద్ జిల్లాలోని ఐదు మండలాలు ఆదిలాబాద్ అర్బన్, బోథ్, భోరజ్, ఇంద్రవెల్లి, గాదిగూడ మండలాల్లో భూగర్భజలం 10 నుంచి 15 మీటర్ల లోతుకు చేరింది. బజార్‌హత్నూర్, జైనథ్, తలమడుగు, భీంపూర్, తాంసి, నార్నూర్, ఉట్నూర్, బేల, ఆదిలాబాద్ రూరల్ మండలాల్లో 10 మీటర్లు అంతకంటే తక్కువ లోతులోకి నీరు చేరింది. జూన్‌లో వర్షాలు పడకపోగా జూలై నెల 20 రోజులు గడుస్తున్నా.. పరిస్థితి మెరుగు పడలేదు. జిల్లాలో శనివారం వరకు 388 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా 220.3 మిల్లీ మీటర్ల వర్షం కురిసింది.

**సాగు, తాగునీటికి ఇబ్బందులు**

ఆదిలాబాద్ జిల్లాలో జూన్ రెండో వారంలో వర్షాలు పడడంతో రైతులు పత్తి, సోయా పంటలు వేశారు. వానలు లేకపోవడంతో పంటల ఎదుగుదల సరిగా లేదు. దీంతో రైతులు పంటలను కాపాడుకొనేందుకు ఇబ్బందులు పడుతున్నారు. బోరుబావుల నుంచి స్ప్రింక్లర్లతో పంటలకు నీటిని అందిస్తున్నారు. సాగునీటి సౌకర్యం లేని రైతులు వానల కోసం ఎదురు చూస్తున్నారు. ఎల్‌నినో ప్రభావం వల్ల వర్షాలు సరిగా పడవని వాతావరణ శాఖ సూచనల నేపథ్యంలో వ్యవసాయశాఖ అధికారులు పత్తి పంటను కాపాడుకొ నేందుకు పంట యాజమాన్య పద్ధతులు పాటించాలని సూచిస్తున్నారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో స్వల్పకాలిక కంది, నువ్వులు, ఆముదం వంటి పంటలు వేయాలని రైతులకు సూచిస్తున్నారు. పత్తి వరుసల వెంబడి గుంతలు తీసి వర్షం నీరు భూమిలోకి పోయేలా చూడాలని సూచిస్తున్నారు. జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల్లో స్థానికులు తాగునీటికి ఇబ్బందులు పడాల్సి వస్తుంది. జిల్లాలో ఏటా జూలై, ఆగస్టు నెలల్లో భారీ వర్షాలు పడి భూగర్భ జలాల పెరుగుదల గణనీయంగా ఉంటుంది.

# సంపాదకీయం

## ఇంధన పంటలకు ఇదే తరుణం!

వచ్చే పదేళ్ల కాలంలో భారత్‌లో అమ్మే అన్ని మోటారు వాహనాలూ ఎలక్ట్రిక్ వెహికిల్స్ మాత్రమే కావాలి. ఒక దశాబ్దకాలంలో మనం దశలవారీగా డీజిల్, పెట్రోల్ వాహనాలను తొలగిస్తూ, వందశాతం ఈవీలకు మళ్లగలిగితే.. మనకు ఏడాదికి 25 కోట్ల టన్నుల భారీ స్థాయి ముడిచమురు అవసరం ఉండదు. బొగ్గు, చమురుపై ఆధారపడటం మానవాళి చరిత్రలో స్వల్పకాలిక దశ మాత్రమే. చివరికి మనకి బొగ్గు, చమురు, గ్యాస్ వనరులు ఖాళీ అవుతాయి. సౌరశక్తిని, జీవపదార్థాన్ని (బయోమాస్) ప్రత్యామ్నాయ ఇంధనంగా మార్చటం మీదే భవిష్యత్తు ఆధారపడి ఉంది. సౌర విద్యుదుత్పత్తి, స్టోరేజీ బ్యాటరీల ద్వారా ఇప్పుడు మనం ఆ ఇంధన స్వప్నానికి మునుపెన్నడూ లేనంత చేరువలోకి వచ్చాం. జీవ పదార్థాన్ని వినియోగ ఇంధనంగా సమర్థవంతంగా మార్చుకోవటానికి కొత్త సాంకేతికతలు ఇప్పుడు మనకో అవకాశాన్నిస్తున్నాయి. మన వ్యవసాయ సాగుభూమి 170--180 మిలియన్ హెక్టార్లు. మొత్తం ప్రపంచ సాగునేలలో ఇది సుమారు 11శాతం. ఏడాది పొడవునా పంటలకు అనుకూలంగా ఉండేలా పుష్కలమైన సూర్యరశ్మి, ఉష్ణోగ్రతలు మనకున్నాయి. మన రుతుపవనాలు కావలసినంత వర్షపాతాన్ని అందిస్తాయి. మన భూములు సారవంతమైనవి. 1950లో భారత్ సుమారు 5.2 కోట్ల మెట్రిక్ టన్నుల ఆహారధాన్యాలను మాత్రమే ఉత్పత్తి చేసింది. దీనివల్ల మనం దిగుమతులపై భారీగా ఆధారపడ్డాం. అలాంటిది, ఇప్పుడు మనకు భారీ మిగులు ఉంది. 2024--25లో రికార్డు స్థాయిలో 35.8 కోట్ల మెట్రిక్ టన్నుల ఆహారధాన్యాలను ఉత్పత్తి చేశాం. దిగుబడుల సమయంలో, మన ఆహార సంస్థ (ఎఫ్‌సీఐ) 8 కోట్ల మెట్రిక్ టన్నుల వరకు గోదాములలో నిల్వ చేస్తోంది. ప్రస్తుతం మన ధాన్యం గిడ్డంగులలో 6 కోట్ల మెట్రిక్ టన్నుల నిల్వలున్నాయి. ఆహారధాన్యాలను ఇలా మనం పెద్దఎత్తున ఉత్పత్తి చేస్తున్నా, వినియోగంలో సమాజం పోకడలు మాత్రం మారిపోయాయి. ప్రజల ఆహారపు అలవాట్లు మారటం, వైవిధ్యభరితం కావటంతో బియ్యం, గోధుమల తలసరి వినియోగం తగ్గిపోయింది. దీంతో మార్కెట్‌లో వాటికి డిమాండ్ పరిమితమైంది. అయినా కూడా ఎప్పుడో కొరతల కాలంలో ప్రవేశపెట్టిన కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ) రూపంలో మార్కెట్ ధర కంటే ఎక్కువ చెల్లించి ప్రభుత్వం బలవంతంగా ధాన్యం కొనాల్సి వస్తోంది. వాటిని ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్)లోకి ఇబ్బడిముబ్బడిగా సరఫరా చేస్తోంది. పీడీఎస్‌కి సరఫరా చేసిన ఆహార ధాన్యాలలో సుమారు 40 శాతాన్ని లబ్ధిదారులు మార్కెట్‌లో తక్కువ ధరకు అమ్ముకుంటున్నారు. రీసైక్లింగ్‌తో ఇవి చాలా సందర్భాలలో తిరిగి ఎఫ్‌సీఐకి చేరుతున్నాయి. మరోవంక, ఎంఎస్‌పీ పేరుతో అర్థరహిత ప్రోత్సాహకం ఇస్తుండటంతో రైతులు మార్కెట్‌లో డిమాండ్ ఉన్న పంటలకు మళ్లటానికి విముఖత వ్యక్తం చేస్తున్నారు. ఇంధన పంటల పెంపకానికి సరైన రీతిలో రూపకల్పన చేసి అమల్లోకి తెస్తే, అన్ని సమస్యలనూ ఒక్కసారిగా పరిష్కరించగలదు. రైతులకు ఆదాయం పెరగటం, ఆహారధాన్యాల ఉత్పత్తి తగ్గించటం, గ్రామీణ పారిశ్రామికీకరణను ప్రోత్సహించటం, ఇంధన భద్రత కల్పించటం, చమురు, గ్యాస్ దిగుమతులను తగ్గించటం, పర్యావరణాన్ని పరిరక్షించటం.. ఇవన్నీ ఆ ఒక్క మార్పుతో సాధ్యమవుతాయి. ఉదాహరణకు, హైబ్రిడ్ సూపర్ నేపియర్ గ్రాస్‌ను నీటి వనరులున్న వరి సాగు భూముల్లో పండించటం. ఆ గడ్డి పెంపకానికి ఆ తరహా భూములు అనువైనవి. దీనివల్ల, రైతులు ఎకరాకు ఏడాదికి సుమారు 160 మెట్రిక్ టన్నుల తాజా గడ్డిని పండించగలరు. దీన్నుంచి 8 టన్నుల కంప్రెస్ చేసిన బయోగ్యాస్ (సీబీజీ)ను ఉత్పత్తి చేయవచ్చు. ఇది ఎల్‌పీజీ(వంటగ్యాస్)కి ప్రత్యామ్నాయం. అంతేకాదు, జీవ ఇంధన నూనె, జీవ కర్బనం (బయోచార్), జీవ ఇంధన ఎరువు వంటివి ఉత్పత్తి చేసి అమ్ముకోవచ్చు. ఈ రకంగా రైతులు ఎకరాకు రూ.80,000 నుంచి 1,00,000 నికర ఆదాయాన్ని ఆర్జించవచ్చు. ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా వెచ్చించనవసరం లేదు. రైతులకు గ్యారంటీగా, స్థిరంగా మంచి ధర లభించేలా భరోసాకు చర్యలు తీసుకుంటే చాలు (ఉదాహరణకు, తాజా నేపియర్ గడ్డి ఎం.టికి రూ.700--800, ఎండు రకానికి టన్నుకు రూ.3,000 వరకు). కాంట్రాక్ట్ వ్యవసాయ పద్ధతిలో ముడిసరుకు లభ్యతకు ఢోకా లేకుండా సీబీజీ పరిశ్రమల స్థాపనకు పారిశ్రామికవేత్తలను ఆహ్వానించాలి. ప్రభుత్వం ఇప్పటికే అటువంటి పరిశ్రమలకు పెట్టుబడి వ్యయ (క్యాపెక్స్) రాయితీలు, సీబీజీ కొనుగోలుకు హామీ ఇవ్వటం వంటి రూపాల్లో ప్రోత్సాహకాలను ఇస్తోంది. మనం చేయవలసిందల్లా ఈ ప్రక్రియను విస్తృత స్థాయికి విస్తరించటం. కాంట్రాక్ట్ వ్యవసాయం, ఉత్పత్తుల సేకరణకు విధివిధానాలను రూపొందించటం, ముడిసరుకును పరిశ్రమలకు అంతరాయం లేకుండా సరఫరా చేయటం, రైతులకు న్యాయమైన ధర వచ్చేట్లు భరోసా ఇవ్వటం. ఈపాటి ప్రయత్నాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధితో చేస్తే, పదుల లక్షల ఎకరాల పల్లపు భూమిలో వరి లాంటి పంటలకు బదులు ఇంధనాన్ని ఉత్పత్తి చేయవచ్చు. మనం భారత్‌లో 11.5 కోట్ల ఎకరాలలో వరి పండిస్తున్నాం. ఇందులో రెండు శాతం-- సుమారు 25 లక్షల ఎకరాల భూమిని గనక నేపియర్ గ్రాస్ సాగుకు పూర్తిస్థాయిలో మళ్లించగలిగి, దాన్ని కంప్రెస్ చేసిన బయోగ్యాస్ (సీబీజీ)గా మార్చగలిగితే సూర్యరశ్మి పుష్కలంగా ఉన్న మన భూముల్లో 2 కోట్ల టన్నుల సీబీజీని ఏటా ఉత్పత్తి చేయగలం. భారతదేశానికి వంటగ్యాస్ దిగుమతి అవసరం ఉండదు. ప్రస్తుత ధరల ప్రకారం-- సుమారు రూ.1,50,000 కోట్ల విదేశీ మారకద్రవ్యాన్ని ఆదా చేసుకోగలం. భూమి ఉత్పాదకత పెరిగినకొద్దీ, మనం ఇంధన పంటల్ని ఎక్కువ ప్రాంతాలకు విస్తరించవచ్చు. ఆహార భద్రతకు ఢోకా లేకుండానే ఇవన్నీ చేయవచ్చు. అదే విధంగా, భారత్‌లో 21 కోట్ల ఎకరాల అటవీ భూమి ఉంది. మన వాతావరణ పరిస్థితులకు అనుగుణమైన ఇంధన చెట్లను అడవుల్లో పెంచవచ్చు. ఉదాహరణకు, పాప్లర్(కాటన్ వుడ్), విల్లో(కొండ గన్నేరు), యూకలిప్టస్ (నీలగిరి), సరుగుడు, గుమ్మడి టేకు(గహర్), మాంగియం (మక్కం), సుబాబుల్ తదితరాలు. ఒక ఎకరం అటవీ భూమిలో ఏటా ఎకరాకు 5 టన్నుల జీవ పదార్థాన్ని (బయోమాస్) సాధారణంగా ఉత్పత్తి చేయవచ్చు. జీవ పదార్థాన్ని ఇంధనంగా పూర్తిస్థాయిలో మార్చటానికి ఇప్పుడు సాంకేతికతలు (పైరోలిసిస్, ఎంజైమ్‌లు) అందుబాటులో ఉన్నాయి. అటవీ భూమిలో సుమారు 10శాతం గనక ఇంధన వృక్షాల పెంపకానికి కేటాయించగలిగితే బయోఇథనాల్, జీవ ఇంధన నూనె, జీవ కర్బనం లేదా సుమారు 2.5 కోట్ల టన్నుల దిగుమతి నూనెకు సమానమైన విలువగల రసాయనాల్ని మనం ఉత్పత్తి చేయగలం. మన భూ విస్తీర్ణం, సారవంత నేలలు, ఉష్ణమండల వాతావరణం, ప్రస్తుత సాంకేతికత, విస్తృత స్థాయి వల్ల సగటు వ్యయం తగ్గటం... ఇవన్నీ మనం హైడ్రోకార్బన్ల దిగుమతి మీద ఆధారపడాల్సిన అవసరం లేకుండా చేస్తున్నాయి. మన ఆర్థిక వ్యవస్థను విముక్తం చేసే అద్భుతావకాశాన్నిస్తున్నాయి. ఒక కీలక విధాన నిర్ణయం అమలు 'ఇన్ని రకాల లాభాలను సమాజానికి అందించటం' అరుదుగా మాత్రమే జరుగుతుంది. మనం ఈ అవకాశాన్ని తక్షణం అందిపుచ్చుకోవాలి.

# నిరసన.. నైతిక బాధ్యత




సామాజిక కార్యకర్త, విద్యావేత్త, పర్యావరణ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్ ఇరవైరోజులుగా ఢిల్లీలోని జంతర్‌మంతర్ దగ్గర ఆమరణదీక్షలో ఉన్నారు. ఆయన ఆరోగ్యం తీవ్రంగా క్షీణించిందని, పదికేజీలకు పైగా బరువు తగ్గారని, దీక్షసాగితే కీలక అవయవాలపై దుష్ప్రభావాలు తప్పవని వైద్యబృందం హెచ్చరిస్తోంది. ఆయన ప్రాణానికి ప్రమాదం ఉన్నది కనుక, దీక్ష విరమింపచేయాలంటూ దాఖలైన పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు కొట్టివేస్తూ, ప్రతీ పౌరుడి ప్రాణమూ విలువైనదేనని, వాంగ్‌చుక్‌కు ప్రభుత్వ వైద్యులతో నిరంతర పరీక్షలు నిర్వహిస్తూ, వైద్యపరమైన చర్యలన్నీ చేపట్టాలని కోర్టు ఆదేశించింది. ఆయనతోపాటుగా ఆమరణదీక్షలో ఉన్న ముగ్గురు విద్యార్థినేతల ఆరోగ్యం బాగా దిగజారిందని, తక్షణమే దీక్షవిరమించాల్సిందిగా ఒకరిని వైద్యులు హెచ్చరించినట్టుగా వార్తలు వస్తున్నాయి. వాంగ్‌చుక్ మాత్రం తాను బయటకు బలహీనంగా కనిపిస్తున్నా, లోన గట్టిగానే ఉన్నానని హామీ ఇస్తున్నారు. సోమవారం శీతాకాల సమావేశాలు మొదలవుతున్న పార్లమెంట్ వరకూ కాక్రోచ్ జనతాపార్టీ చేపట్టబోయే శాంతియుత ర్యాలీలో పాల్గొనేందుకు తాను కచ్చితంగా ఆ రోజువరకూ జీవించే ఉంటానని వాంగ్‌చుక్ విశ్వాసాన్ని ప్రకటించారు.

తనను దీక్ష విరమించుకోవాలని ఒత్తిడి చేయవద్దని, సోమవారం నాటి ర్యాలీలో పాలుపంచుకొని ఉద్యమానికి మద్దతు ఇవ్వాలని వాంగ్‌చుక్ విజ్ఞప్తి చేస్తున్నారు. ఆయన పక్షాన నిలవడానికి మహామహులెవ్వరికీ ధైర్యం లేకపోయిందని సోషల్ మీడియాలో విమర్శలు ఉన్నప్పటికీ, దీక్షాస్థలిని సందర్శించి మద్దతు ప్రకటిస్తున్న ప్రముఖులు, నేతలు లేకపోలేదు. కొందరు స్వయంగా వచ్చి సంఘీభావం ప్రకటిస్తే, బీజేపీ ప్రభుత్వ కఠినవైఖరిని పలు వేదికలద్వారా మరికొందరు ప్రశ్నిస్తున్నారు. నీట్ వైఫల్యం మీద స్వయంగా నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తూ, ధర్మేంద్రప్రధాన్ రాజీనామాకు డిమాండ్ చేస్తున్న కాంగ్రెస్‌పార్టీ, కాస్తంత ఆలస్యంగానైనా వాంగ్‌చుక్ పక్షాన మాట్లాడుతోంది. 1984లో లద్దాఖ్ వాసులకు ఎస్టీ హోదా ఇవ్వాలంటూ వాంగ్‌చుక్ తండ్రి వాంగ్యాల్ ఇలాగే దీక్షకు దిగితే ఇందిరాగాంధీ స్వయంగా లెహ్ వెళ్ళి, డిమాండ్లు నెరవేరుస్తానని హామీ ఇచ్చి దీక్ష విరమింపచేసిన ఘట్టాన్ని ఆ పార్టీనేతలు గుర్తుచేస్తున్నారు. 2011లో అన్నాహజారే దీక్ష సందర్భంలోనూ మన్మోహన్ సింగ్ మానవీయంగా వ్యవహరించారని, అభిప్రాయభేదాలు ఉన్నప్పటికీ చర్చించడం, కలసికట్టుగా వ్యవహరించడం ఆ మహానుభావులకు తెలుసునని కాంగ్రెస్ వ్యాఖ్యానిస్తోంది. వాంగ్‌చుక్ ఈ దీక్షకు దిగడానికి బీజేపీమీద ఆయనకు ఉన్న పాతకక్షలే కారణమంటూ కొన్ని హిందీ చానెళ్ళలోనూ, సోషల్ మీడియాలోనూ బురదజల్లే పని మరోపక్క జోరుగా సాగుతోంది.

లద్దాఖ్‌కు రాష్ట్రహోదా, ఆరో షెడ్యూల్ రక్షణల కోసం గత ఏడాది వాంగ్‌చుక్ సుదీర్ఘపోరాటం చేసినప్పుడు ప్రభుత్వం ఏమాత్రం లక్ష్యపెట్టలేదు. పైగా, హింసను ప్రేరేపించారన్న ఆరోపణలతో, ఆయన మీద జాతీయ భద్రతాచట్టాన్ని ప్రయోగించి, జైల్లో పడేశారు. 170 రోజులు జైల్లో ఉన్నాక, సుప్రీంకోర్టులో కేసు చివరివిడత విచారణకు రెండురోజుల ముందు ప్రభుత్వం ఆయనను విడుదలచేసింది. దానితోపాటు, ఆయనను అరెస్టుచేయడానికి ప్రాతిపదికలుగా వాడిన పాకిస్థాన్‌తో సంబంధాలు, అనుమానస్పద విదేశీపర్యటనలు, అక్రమ విరాళాల సేకరణ ఇత్యాది ఆరోపణలను కూడా గాలికి వదిలేసింది. ఇప్పటి ఆయన డిమాండ్లలో ప్రభుత్వానికి గిట్టనివీ, నెరవేర్చలేనివీ కొన్ని ఉండవచ్చు. కానీ, మొత్తంగా పోటీ పరీక్షల విశ్వసనీయత దెబ్బతినివున్న పరిస్థితుల్లో ఉద్యమకారులు డిమాండ్ చేస్తున్న సంస్కరణలపై మాట్లాడటానికీ, తగిన చర్యలు చేపట్టడానికీ ప్రభుత్వానికి అభ్యంతరం ఉండనక్కరలేదు. ప్రజల పక్షాన నిరశనలు, ఉద్యమాలు చేయడం వాంగ్‌చుక్‌కు కొత్తకాదు. రేపోమాపో ఆయన దీక్ష విరమించినా ఎవరూ దానిని వైఫల్యంగా భావించరు. కానీ, నెలన్నరనుంచి సాగుతున్న ఈ ఉద్యమాన్ని బేఖాతరు చేయడం ప్రభుత్వానికి అప్రదిష్ఠతెస్తుం ది, మానవత్వం, జవాబుదారీతనం కొరవడ్డాయన్న అభిప్రాయానికి తావిస్తుంది. శాంతియుతంగా సాగుతున్న నిరసనను అలాగే ముగిసేట్టు చూడాల్సిన బాధ్యత ఇరుపక్షాలపైనా ఉంది.

# మళ్ళీ కాలుదువ్వుతున్న 'నాటో'

ఇటీవల అనేక సందర్భాల్లో నాటో మిలిటరీ కూటమి మధ్య ఐక్యత సన్నగిల్లిందన్న భావన అందరికీ కలిగింది. ఉదాహరణకు-- గ్రీన్‌ల్యాండ్‌ను ఆక్రమిస్తామని అమెరికా అంటే.. నాటో కూటమిలో ఒక్క సభ్యదేశం కూడా అమెరికాను బలపర్చలేదు. పైగా సభ్యదేశాలైన జర్మనీ, ఇంగ్లాండ్, ఫ్రాన్స్, ఇటలీ, నెదర్లాండ్ దేశాల సైనికులు గ్రీన్‌ల్యాండ్‌లో దిగి డెన్మార్క్‌కు అండగా నిలిచారు. 'ఇరాన్‌పై దాడికి కలిసి రండి' అని ట్రంప్ పిలుపునిస్తే స్పెయిన్, ఇటలీ, జర్మనీ, ఫ్రాన్స్, యూకే తదితర నాటో సభ్య దేశాలు తమకేమీ సంబంధంలేదని అమెరికాను ఏకాకిని చేశాయి. నాటో దేశాల ఒప్పందంలోని 5వ ఆర్టికల్ 'అందరి కోసం ఒక్కరూ, ఒక్కరి కోసం అందరూ' అన్న హామీ ప్రకారం, ఈ దేశాలపై ఏ దేశం దాడి చేసినా మిగతా దేశాలన్నీ కలిసికట్టుగా ఆ దేశంతో యుద్ధానికి దిగాలి. కానీ ఇరాన్‌పై అమెరికా--ఇజ్రాయెల్ తలపెట్టిన దాడికి మద్దతుగా ఈ ఆర్టికల్ అమలు కాలేదు. లోగడ ఇరాక్, అఫ్ఘానిస్థాన్‌లపై దాడికి నాటో దేశాలు తమతో కలిసివచ్చినట్టుగానే ఇప్పుడు ఇరాన్‌పై యుద్ధానికి కూడా కలిసి వస్తాయని ట్రంప్ ఊహించుకొని చివరకు భంగపడ్డాడు. ఎవర్ని అడిగి యుద్ధం ప్రారంభించావని ట్రంప్‌ను నాటో దేశాలు నిలదీశాయి. దీంతో నాటో నిలువునా చీలిపోయిందనే అంతా అనుకున్నారు. కానీ ఇటీవల టర్కీలో జరిగిన నాటో శిఖరాగ్ర సమావేశం ఆ కూటమి మళ్లీ పటిష్ఠం అవుతుందన్న భావనను కలిగించింది. "మరింత బలమైన నాటోతో మరింత బలమైన ఐరోపా" అనే నినాదం నాటో 3.0 భావనను సాకారం చేయనుంది. దీని ప్రకారం, ఐరోపా తన రక్షణ బలాన్ని రష్యాకు వ్యతిరేకంగా పెంచబోతోంది. చైనాను ఎదుర్కోవడానికి అమెరికా తన బలగాలను ఆసియా పసిఫిక్‌లో కేంద్రీకరించబోతున్నది.



ఇటీవల టర్కీలో జరిగిన 32 సభ్య దేశాల నాటో కూటమి 36వ శిఖరాగ్ర సమావేశంలో ప్రతి సభ్యదేశం తన సైన్యం కోసం స్థూల దేశీయోత్పత్తిలో 5 శాతాన్ని ఖర్చు చేయాలన్న ప్రతిపాదన వచ్చింది. అలాగే రష్యాకు వ్యతిరేకంగా 80 బిలియన్ల విలువ చేసే ఆయుధాల్ని ఉక్రెయిన్‌కు పంపాలని నాటో కూటమి నిర్ణయించింది. ఈ శిఖరాగ్ర సమావేశం కోసం ఎర్డోగాన్ ప్రభుత్వం టర్కీ రాజధాని అంకారాను దిగ్బంధించి, పదమూడు రోజుల పాటు అన్ని ప్రదర్శనలను నిషేధించింది. 225 మందిని అదుపులోకి తీసుకుని, 103 మందిని జైలులో పెట్టింది. సమావేశానికి ముందు మిత్ర దేశాల కంపెనీల మధ్య పదుల బిలియన్ల డాలర్ల విలువైన ఒప్పందాలు కుదిరాయి. ముఖ్యంగా అధిక లాభాల వేటకు పరుగెత్తే ఆయుధ కంపెనీలకు పండుగే.

రెండువేల కిలోమీటర్ల కంటే ఎక్కువ దూరంలో ఉన్న లక్ష్యాలను ఛేదించగల సుదూర క్షిపణులను నిర్మించడానికి బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ ఈ సమావేశంలో 50 బిలియన్ డాలర్ల కార్యక్రమాన్ని ప్రకటించాయి. ఈ దూరం మాస్కోను లక్ష్యంగా చేసుకోవడానికే. సిటీ గ్రూప్, డాయిష్ బ్యాంక్, బీఎన్‌పీ పారిబాస్‌తో సహా కొన్ని బ్యాంకులు వీటి నిర్మాణం కోసం ఇప్పటికే 217 బిలియన్ డాలర్లను సమీకరించాయి. అదే సమయంలో అమెరికా బడ్జెట్ 850 బిలియన్ల యూరోలుగా ఉంది. యూరోపియన్ కమిషన్ ప్రెసిడెంట్ ఉర్సులా వాన్ డెర్ లేయన్ 2030 నాటికి పునరాయుధీకరణ కోసం 800 బిలియన్ల యూరోలను మానవ విధ్వంసానికి పాల్పడే ఆయుధాలకు కేటాయించటానికి తహతహలాడుతున్నారు.

నాటో కూటమి ఒకప్పటి సోవియట్ యూనియన్‌కు, సోషలిస్టు దేశాలకు వ్యతిరేకంగా ఏర్పడి, ప్రచ్ఛన్న యుద్ధానికి, ఆయుధ పోటీకి కారణమైంది. 1989లో జీడీఆర్-- పశ్చిమ జర్మనీతో విలీనం సందర్భంగా గోర్బచెవ్--బుష్‌ల మధ్య పెద్దమనుషుల ఒప్పందం జరిగింది. దీని ప్రకారం, నాటో కూటమి తూర్పు ఐరోపాకు ఒక్క అంగుళం కూడా విస్తరించకూడదు. 1991 ప్రారంభంలో సోవియట్ యూనియన్, సోషలిస్టు దేశాలు పతనమైన తర్వాత రష్యా వార్సా సంధి కూటమిని రద్దు చేసుకుంది. కానీ, ప్రచ్ఛన్న యుద్ధం ముగిసినా నాటో రద్దు కాలేదు. పైగా ఒప్పందాన్ని ఉల్లంఘించి రష్యాకు వ్యతిరేకంగా ఒకప్పటి తూర్పు సోషలిస్టు దేశాలకు నాటోను విస్తరించింది. కొన్ని బాల్టిక్ రిపబ్లిక్‌లు కూడా నాటోతో చేరాయి. ఇవన్నీ ఒకప్పటి సోవియట్ యూనియన్‌లో అంతర్భాగంగా ఉండేవి. రష్యాలో బలహీనమైన ఆర్థిక వ్యవస్థతోపాటు, అప్పటి రష్యా అధ్యక్షుడు ఎల్సిన్ అసమర్థత కారణంగా నాటో చకాచకా పావులు కదిపి విస్తరించింది. ఇప్పుడది ఉక్రెయిన్‌ను అడ్డుపెట్టుకొని రష్యాను దెబ్బతీయడానికి ప్రయత్నిస్తోంది.

## పీఓకేలో ఆందోళనలు తీవ్రం

**న్యూఢిల్లీ :** పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ కొన్ని రోజులుగా అట్టుడుకుతోంది. గత కొన్ని రోజులుగా పరిస్థితులు ఉద్రిక్తంగా మారాయి. పాకిస్తాన్ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా రావల్కోట్ సహా పలు ప్రాంతాల్లో వేలాది మంది ప్రజలు వీధుల్లోకి వచ్చి నిరసనలు చేపడుతున్నారు. ధరల పెరుగుదల, విద్యుత్ కొరత, పరిపాలనా సమస్యలు, మౌలిక సదుపాయాల లోపం వంటి అంశాలపై ఆందోళనలు కొనసాగుతున్నాయి. ఈ పరిణామాలు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో నెలకొన్న అసంతృప్తిని మరోసారి వెలుగులోకి తెచ్చాయి. స్థానిక వర్గాల ప్రకారం, నిరసనలను నియంత్రించేందుకు పాకిస్తాన్ అధికారులు కఠిన చర్యలు తీసుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆహారం, ఇతర నిత్యావసర వస్తువుల సరఫరాపై ఆంక్షలు విధించారని కొందరు స్థానిక నాయకులు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో కొందరు నాయకులు అంతర్జాతీయ సమాజం దృష్టి ఈ అంశంపై పడాలని కోరుతున్నారు. రక్షణ విశ్లేషకుడు, రిటైర్డ్ లెఫ్టినెంట్ కల్నల్ జె.ఎస్. సోధి మాట్లాడుతూ, పాకిస్తాన్ పాలనపై ప్రజల్లో అసంతృప్తి చాలా కాలంగా ఉందని అభిప్రాయపడ్డారు. అయితే, ఆయన చేసిన రాజకీయ విశ్లేషణలు వ్యక్తిగత అభిప్రాయాలేనని గమనించాలి. భవిష్యత్తులో అక్కడ మరింత పెద్ద ఉద్యమం చెలరేగే అవకాశం ఉందని ఆయన వ్యాఖ్యానించారు. 2023లో ఏర్పాటైన జాయింట్ అవామీ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ప్రజలు మొత్తం 38 డిమాండ్లను ప్రభుత్వం ముందుంచారు. ఈ కమిటీలో రవాణా రంగ ప్రతినిధులు, దుకాణదారులు, చిన్న వ్యాపారులు, పదవీ విరమణ చేసిన ఉద్యోగులు తదితరులు ఉన్నారు. పెన్షన్ల చెల్లింపు, పిండి, విద్యుత్ ధరల తగ్గింపు, మెరుగైన ఆరోగ్య సేవలు, మీర్‌పూర్‌లో అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణం, విద్యుత్ మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఆస్తుల బదిలీలపై పన్నుల తగ్గింపు వంటి అంశాలు ప్రధాన డిమాండ్లలో ఉన్నాయి. స్థానికులు, గత రెండేళ్లలో జరిగిన నిరసనల సందర్భంగా మరణించిన వారి కుటుంబాలకు నష్టపరిహారం ఇవ్వాలని కూడా డిమాండ్ చేస్తున్నారు. అలాగే విద్యుత్ ఉత్పత్తిలో కీలక ప్రాంతంగా ఉన్నప్పటికీ, విద్యుత్ కొరత కొనసాగుతోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# వరి ఉరి అవుతుందా...

**నల్గొండ :** వరి పంట పెరగడాన్ని గొప్పగా ప్రచారం చేసుకుంటున్నాయి రాజకీయ పార్టీలు. నిజంగా వరి విస్తీర్ణం బాగా పెరిగింది. కానీ దాని వల్ల రైతుకు.. లేదా మార్కెట్కు ఏమైనా లాభం కలుగుతుందా అంటే.. ఆలోచించాల్సిన అవసరం. వరి పంట మాత్రమే గొప్పదన్నట్లుగా ప్రచారం చేసి..దానికి తగ్గట్లుగా ఇచ్చిన ప్రోత్సాహం వల్ల రైతులు ఇక్కట్లు పడుతున్నారు. ధాన్యం అమ్ముకోలేని పరిస్థితికి చేరుతున్నారు.తెలంగాణ రాష్ట్రంలో వరి పంట విస్తీర్ణం, దిగుబడి గత పన్నెండేళ్లలో అనూహ్యంగా, ఊహించని రీతిలో పెరిగిందనేది అధికారిక గణాంకాలు స్పష్టం చేస్తున్న పరమ సత్యం. తెలంగాణ నేడు దేశంలోనే ధాన్య భాండాగారంగా అవతరించింది. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి 2013-14 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రంలో వరి సాగు విస్తీర్ణం కేవలం 20 లక్షల హెక్టార్లు అంటే సుమారు 49 లక్షల ఎకరాలు కాగా, ఉత్పాదకత కేవలం 65.5 లక్షల టన్నులుగా రికార్డయ్యింది.అయితే, కాళేశ్వరం వంటి భారీ సాగునీటి ప్రాజెక్టులు, ఉచిత విద్యుత్, రైతు భరోసా వంటి సర్కారు ప్రోత్సాహకాలతో పన్నెండేళ్లు తిరిగేసరికి 2025-26 నాటికి వరి సాగు ఏకంగా 129.80 లక్షల ఎకరాలకు చేరింది. ప్రస్తుత సీజన్లో సుమారు 282 లక్షల టన్నుల రికార్డు వరి ఉత్పత్తితో, దేశంలోనే యాసంగి వరి సాగులో తెలంగాణ అగ్రస్థానంలో నిలిచింది.కానీ, అంకెల్లో కనిపిస్తున్న ఈ రికార్డుల వైభవం క్షేత్రస్థాయిలో ఉన్న రైతులకు నిజంగానే మేలు చేస్తోందా? అంటే 'లేదు' అనే సమాధానమే వస్తోంది. దేశంలోనే అత్యధిక పంట పండించామంటూ పాలకులు ఢంకా బజాయించుకోవడానికి, రాజకీయంగా గొప్పలు చెప్పుకోవడానికి ఈ వరి బూమ్ బాగానే ఉపయోగపడుతోంది కానీ.. మిగులు దిగుబడితో మార్కెట్ కుప్పకూలి రైతులకు నికర లాభాలు దక్కకుండా పోతున్నాయి. కేంద్ర ప్రభుత్వం, ఆహార మంత్రిత్వ శాఖ దేశవ్యాప్తంగా వరి సాగును తగ్గించాలని, నీటి లభ్యత తక్కువగా ఉండే వాణిజ్య, ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లాలని పదే పదే సూచిస్తోంది.అయినప్పటికీ, మన పాలకులు కేవలం "వరి వేయడమే ఒక అద్భుత ప్రగతి" అన్నట్లుగా ప్రచారం కల్పించడంతో.. మార్కెట్ డిమాండ్తో సంబంధం లేకుండా రైతులంతా ఒకే రకమైన వరి సాగు వైపు గుడ్డిగా అడుగులు వేశారు.ఈ విషయంలో పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ కొంత ముందుచూపుతో వ్యవహరిస్తోందనే చెప్పాలి. ఏపీలో



ఉద్దేశపూర్వకంగానే సాంప్రదాయ వరి పంట విస్తీర్ణాన్ని క్రమంగా తగ్గించి, అంతర్జాతీయంగా మంచి గిట్టుబాటు ధరలు లభించే వాణిజ్య పంటలు, ఉద్యానవన తోటలు , ఆయిల్ పామ్ వైపు రైతులను విజయవంతంగా మళ్లిస్తున్నారు. దేశంలోనే రబీ వరి సాగులో తెలంగాణ 59.90 లక్షల ఎకరాల్లో పంట వేస్తే, ఏపీ కేవలం 17.29 లక్షల ఎకరాలకే పరిమితం చేసింది. ఇలా క్రాప్ డైవర్సిఫికేషన్ చేయడం వల్ల ఏపీ రైతులకు డిమాండ్ ఆధారిత గిట్టుబాటు ధర దక్కుతోంది. కానీ తెలంగాణలో మాత్రం మిగులు ధాన్యాన్ని ఏం చేసుకోవాలో తెలియక, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ ప్రతి ఏటా వేల కోట్ల రూపాయలు అప్పులు చేసి సేకరించాల్సి వస్తోంది.వాస్తవానికి, వరి పంట ఎప్పుడూ ఒకే రకమైన ఏకపంట విధానానికి దారితీస్తుంది. ఇది భూగర్భ జలాలను, ఉచిత విద్యుత్ను విపరీతంగా అడుగంటించడంతో పాటు దీర్ఘకాలంలో భూసారాన్ని కూడా దెబ్బతీస్తుంది. అంతకంటే ముఖ్యంగా, ఎంత శ్రమించినా అంతిమంగా లభించే కనీస మద్దతు ధర పెట్టుబడి ఖర్చులకు మాత్రమే సరిపోతోంది. మార్కెట్లో అధిక డిమాండ్ ఉన్న పప్పుధాన్యాలు, నూనెగింజలు, సిరిధాన్యాలు , హై-వాల్యూ ఉద్యానవన పంటల వైపు మన రైతులను ప్రోత్సహించడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయి. తృణధాన్యాలు, కమర్షియల్ పంటలకు సరైన మార్కెటింగ్ నెట్వర్క్, కోల్డ్ స్టోరేజీలు కల్పించకపోవడం వల్లే నేటికీ సామాన్య రైతు 'వరి' అనే సురక్షితమైన కానీ తక్కువ లాభదాయకమైన వలయంలోనే చిక్కుకుపోవాల్సి వస్తోంది.ఈ సంక్షోభం నుంచి తెలంగాణ వ్యవసాయ రంగం బయటపడాలంటే.. ఇకనైనా కేవలం రికార్డుల కోసం వరి సాగును పెంచడం ఆపి, మార్కెట్ సెంట్రిక్ పంటల వైపు మళ్లక తప్పదు. ఏ పంట వేస్తే రైతు జేబు నిండుతుందో, ఏ పంటకు అంతర్జాతీయ మార్కెట్లో క్రేజ్ ఉందో గుర్తించి, వాటికి కూడా పూర్తి స్థాయిలో కొనుగోలు గ్యారెంటీని, రాయితీలను ఇస్తూ పటిష్టమైన పాలసీని తేవాలి. లేనిపక్షంలో, రాష్ట్ర ఖజానాపై 'వరి సేకరణ' భారం పెరిగిపోవడంతో పాటు, దేశంలోనే అత్యధిక ధాన్యం పండిస్తున్నా.. అప్పుల ఊబిలోనే మగ్గిపోయే దుస్థితి తెలంగాణ అన్నదాతకు తప్పదని వ్యవసాయ ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# మహేష్ గౌడపై వేటు తప్పదా

**హైదరాబాద్ :** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికార పగ్గాలు చేపట్టి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనపై, సంక్షేమ పథకాల అమలుపై పూర్తి స్థాయిలో దృష్టి కేంద్రీకరించినప్పటికీ.. పార్టీ అంతర్గత వ్యవహారాలు మాత్రం గాంధీభవన్ను కుదిపేస్తున్నాయి. రోజురోజుకూ పెచ్చుమీరుతున్న గ్రూపు రాజకీయాలు, అంతర్గత కుమ్ములాటలను చక్కదిద్దే బలమైన నాథుడు కరువవడంతో పార్టీలో తీవ్ర గందరగోళ పరిస్థితులు నెలకొంటున్నాయి. భిన్న ధృవాలుగా ఉండే సీనియర్ నేతలను, విభిన్న వర్గాలను సమన్వయపరిచే ఒక సమర్థవంతమైన నాయకత్వం లేకపోవడమే ఈ సంక్షోభానికి ప్రధాన కారణమని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర కాంగ్రెస్ పగ్గాలను మార్చడం ఒక్కటే దీనికి పరిష్కారమనే చర్చ ఢిల్లీ పీఠం నుండి గల్లీ వరకు జోరుగా సాగుతోంది.ఇటీవలి కాలంలో చోటుచేసుకుంటున్న పరిణామాలు కాంగ్రెస్ హైకమాండ్కు తీవ్ర తలనొప్పిగా మారాయి. ముఖ్యంగా యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయ బోర్డు నియామక ప్రక్రియ పార్టీలో పెద్ద దుమారమే రేపింది. ఈ బోర్డులో జూనియర్లకు పదవులు కట్టబెట్టి, పార్టీని నమ్ముకున్న సీనియర్లకు మొండిచేయి చూపించారనే అసంతృప్తి బహిరంగంగానే వ్యక్తమవుతోంది. తాము ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాల్లో కనీసం తమకు సమాచారం లేకుండానే నియామకాలు జరగడంపై సీనియర్ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఈ వివాదం సద్దుమణగక ముందే, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడి వ్యవహారం పార్టీని మరింత రక్షణలో పడేసింది. ఒక కీలకమైన బీసీ నేతను ఉద్దేశించి ఆయన చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర కలకలం సృష్టించాయి. సామాజిక సమీకరణాలు అత్యంత ప్రాధాన్యత కలిగిన తెలంగాణ వంటి రాష్ట్రంలో, బలమైన బీసీ వర్గానికి చెందిన నేతపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం కాంగ్రెస్ సాంప్రదాయానికి విరుద్ధమని సొంత పార్టీ నేతలే మండిపడుతున్నారు. ఈ వ్యవహారం పార్టీ ప్రతిష్టను దెబ్బతీయడమే కాకుండా, అంతర్గత కుల సమీకరణాల ఘర్షణకు దారితీస్తోంది.మరోవైపు, తుంగతుర్తి నియోజకవర్గానికి సంబంధించిన స్థానిక పంచాయతీ ఏకంగా పార్టీ రాష్ట్ర కార్యాలయమైన గాంధీభవన్కే చేరింది. స్థానిక నేతల మధ్య ఉన్న ఆధిపత్య పోరు కారణంగా గాంధీభవన్ వేదికగా ఇరువర్గాలు గందరగోళానికి దిగడం, వాగ్వాదానికి దారితీయడం మీడియాలో హాట్ టాపిక్ అయింది. దీనికి తోడు సీనియర్ నేత కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వైఖరి, ఆయన అనుసరిస్తున్న సొంత లైన్ పార్టీకి నిరంతరం సవాల్గా మారుతూనే ఉంది. నియోజకవర్గాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు, పాత కాంగ్రెస్ శ్రేణుల మధ్య సరైన సమన్వయం కుదరకపోవడంతో క్యాడర్ తీవ్ర అయోమయానికి లోనవుతోంది.ఈ మొత్తం సంక్షోభానికి ప్రస్తుత పీసీసీ నాయకత్వ శైలి, మేనేజ్మెంట్ లోపమే కారణమనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పార్టీలో వస్తున్న సమస్యలను ప్రాథమిక దశలోనే పరిష్కరించడంలో, నేతల మధ్య రాజీ కుదర్చడంలో పీసీసీ చీఫ్ పూర్తిగా విఫలమయ్యారంటూ సీనియర్లు భావిస్తున్నారు. రాష్ట్ర స్థాయిలోనే పరిష్కరించాల్సిన ప్రతి చిన్న విషయానికి ఢిల్లీ వైపు చూడటంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఈ క్రమంలోనే పీసీసీ చీఫ్ పనితీరుపై తీవ్ర అసంతృప్తిగా ఉన్న పలువురు సీనియర్ నేతలు నేరుగా ఏఐసీసీ హైకమాండ్కు లిఖితపూర్వక ఫిర్యాదులు పంపినట్లు



సమాచారం.ప్రస్తుత పరిస్థితుల్లో తెలంగాణ కాంగ్రెస్ను గాడిలో పెట్టాలంటే నాయకత్వ మార్పు అనివార్యమనే సంకేతాలు అందుతున్నాయి. పాలనలో బిజీగా ఉన్న సీఎం రేవంత్ రెడ్డికి అండగా ఉంటూ, ఇటు పార్టీని క్రమశిక్షణతో నడపగలిగే ఒక సీనియర్, అందరికీ ఆమోదయోగ్యుడైన నేతకు పీసీసీ చీఫ్ పదవి అప్పగించాలని హైకమాండ్ తీవ్రంగా యోచిస్తున్నట్లు తెలుస్తోంది. గ్రూపు రాజకీయాలకు చెక్ పెట్టి, పార్టీ కేడర్లో భరోసా నింపే కొత్త సారథి కోసం అన్వేషణ మొదలైనట్లు టాక్. అధికారంలో ఉండి కూడా నిరంతరం వివాదాలతో సాగుతున్న తెలంగాణ కాంగ్రెస్ అంతర్గత రాజకీయం రాబోయే రోజుల్లో ఎలాంటి మలుపులు తిరుగుతుందో, పీసీసీ పగ్గాలు ఎవరికి దక్కుతాయో చూడాలి.

**ముదురుతున్న గొడవలు**

తెలంగాణలో అధికార పగ్గాలు చేపట్టినప్పటికీ అధికార కాంగ్రెస్ పార్టీలో అంతర్గత కుమ్ములాటలు, గ్రూపు రాజకీయాలు రోజురోజుకూ పెచ్చుమీరుతున్నాయి. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పూర్తి స్థాయిలో ప్రభుత్వ పాలనపై, సంక్షేమ పథకాల అమలుపై దృష్టి కేంద్రీకరించినప్పటికీ.. పార్టీ వ్యవహారాలను చక్కదిద్దే బలమైన నాథుడు కరువవడంతో గాంధీభవన్లో గందరగోళ పరిస్థితులు నెలకొంటున్నాయి. భిన్న ధృవాలుగా ఉండే సీనియర్ నేతలను, విభిన్న వర్గాలను ఒక తాటిపైకి తెచ్చే బలమైన సమన్వయకర్త లేకపోవడం వల్లే పార్టీలో ఈ అంతర్గత సంక్షోభం ముదురుతోందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అధిష్టానానికి తీవ్ర తలనొప్పిగా మారాయి. ముఖ్యంగా యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయ బోర్డు నియామక ప్రక్రియ పార్టీలో పెద్ద దుమారమే రేపింది. ఈ బోర్డు నియామకంలో తమకు సరైన ప్రాధాన్యత దక్కలేదని, జూనియర్లకు పదవులు కట్టబెట్టారని పార్టీ కోసం ఎప్పటి నుంచో నమ్ముకుని ఉన్న సీనియర్ నేతలు తీవ్ర అసంతృప్తికి గురయ్యారు. తాము ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాల్లో తమకు తెలియకుండానే నియామకాలు జరగడంపై వారు బహిరంగంగానే తమ అసంతృప్తిని వ్యక్తపరుస్తున్నారు. ఈ వివాదం సద్దుమణగక ముందే, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడి వ్యవహారం పార్టీని మరింత రక్షణలో పడేసింది. ఒక కీలకమైన బీసీ నేతను ఉద్దేశించి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర కలకలం సృష్టించాయి. సామాజిక సమీకరణాలు అత్యంత ప్రాధాన్యత కలిగిన తెలంగాణ వంటి రాష్ట్రంలో, బలమైన బీసీ వర్గానికి చెందిన నేతపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం కాంగ్రెస్ సాంప్రదాయానికి విరుద్ధమని సొంత పార్టీ నేతలే మండిపడుతున్నారు. ఈ వ్యవహారం పార్టీ ప్రతిష్టను దెబ్బతీయడమే కాకుండా, అంతర్గత కుల సమీకరణాల ఘర్షణకు దారితీస్తోంది.మరోవైపు, తుంగతుర్తి నియోజకవర్గానికి సంబంధించిన స్థానిక పంచాయతీ ఏకంగా పార్టీ రాష్ట్ర కార్యాలయమైన గాంధీభవన్కే చేరింది. స్థానిక నేతల మధ్య ఉన్న విభేదాలు, ఆధిపత్య పోరు కారణంగా గాంధీభవన్ వేదికగా ఇరువర్గాలు గందరగోళానికి దిగడం, వాగ్వాదానికి దారితీయడం మీడియాలో హాట్ టాపిక్ అయింది. దీనికి తోడు సీనియర్ నేత కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వైఖరి, ఆయన అనుసరిస్తున్న సొంత లైన్ పార్టీకి నిరంతరం సవాల్గా మారుతూనే ఉంది. నియోజకవర్గాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు మరియు పాత కాంగ్రెస్ శ్రేణుల మధ్య సరైన సమన్వయం కుదరకపోవడంతో క్యాడర్ తీవ్ర అయోమయానికి లోనవుతోంది.ఈ మొత్తం సంక్షోభానికి ప్రస్తుత పీసీసీ నాయకత్వ శైలి, మేనేజ్మెంట్ లోపమే కారణమనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పార్టీలో వస్తున్నా సమస్యలను ప్రాథమిక దశలోనే పరిష్కరించడంలో, నేతల మధ్య రాజీ కుదర్చడంలో పీసీసీ చీఫ్ సామర్థ్యం సరిపోవడం లేదంటూ సీనియర్లు భావిస్తున్నారు. సమస్యల తీవ్రతపై నివేదికలు సిద్ధం చేసి, రాష్ట్ర స్థాయిలోనే సెటిల్ చేయాల్సింది పోయి.. ప్రతి చిన్న విషయానికి ఢిల్లీ వైపు చూడటంపై అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఈ క్రమంలోనే పీసీసీ చీఫ్ పనితీరుపై అసంతృప్తిగా ఉన్న పలువురు సీనియర్ నేతలు నేరుగా ఏఐసీసీ హైకమాండ్కు లిఖితపూర్వక ఫిర్యాదులు పంపినట్లు సమాచారం.తెలంగాణ కాంగ్రెస్ పగ్గాలను మార్చాలనే ప్రచారం ఢిల్లీ పీఠం నుండి గల్లీ వరకు జోరుగా సాగుతోంది. పాలనలో బిజీగా ఉన్న సీఎం రేవంత్ రెడ్డికి అండగా ఉంటూ, ఇటు పార్టీని క్రమశిక్షణతో నడపగలిగే ఒక సీనియర్, అందరికీ ఆమోదయోగ్యుడైన నేతకు పీసీసీ చీఫ్ పదవి అప్పగించాలని హైకమాండ్ యోచిస్తున్నట్లు తెలుస్తోంది. అధికారంలో ఉండి కూడా నిరంతరం వివాదాలతో సాగుతున్న తెలంగాణ కాంగ్రెస్ అంతర్గత రాజకీయం రాబోయే రోజుల్లో ఎలాంటి మలుపులు తిరుగుతుందో చూడాలి.


## ఫ్యాన్స్ పేరుతో హీరోల ఇమేజ్‌తో ఆట

**హైదరాబాద్ :** తెలుగు రాష్ట్రాల్లో సినిమా, రాజకీయాల మధ్య బంధం ఇప్పటిది కాదు. కానీ ఇటీవల కాలంలో ఈ బంధం సరికొత్తగా, అత్యంత ప్రమాదకరమైన మలుపు తిరిగింది. జూనియర్ ఎన్టీఆర్, అల్లు అర్జున్ వంటి నటులు తమ అసాధారణ ప్రతిభతో పాన్ ఇండియా స్టార్లుగా ఎదిగి, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకునేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నారు. సినీ కెరీర్ పరంగా క్షణం తీరిక లేకుండా వారు తమ మార్కెట్ను విస్తరిస్తుంటే.. కొందరు మాత్రం వారిని ప్రాంతీయ రాజకీయ చట్రంలో ఇరికించేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. వారిని పూర్తిగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాజకీయాలకే పరిమితం చేయాలనే ఒక నిగూఢ రాజకీయ కుట్ర క్షేత్రస్థాయిలో జోరుగా సాగుతోందని ఇటీవల పరిణామాలు నిరూపిస్తున్నాయి. ఈ కుట్రలో అత్యంత విస్మయపరిచే అంశం ఏమిటంటే.. సమాజంలో కొందరు వ్యక్తులు తమను తాము సదరు హీరోలకు వీరాభిమానులు గా ప్రొజెక్ట్ చేసుకుంటున్నారు. ఈ నిష్కల్మషమైన అభిమానం ముసుగులో వారు తమ సొంత రాజకీయ ఎజెండాలను అత్యంత చాకచక్యంగా అమలు చేస్తున్నారు. సోషల్ మీడియా వేదికగా హీరోల పేర్లతో అనధికారిక అసోసియేషన్లు, డిజిటల్ గ్రూపులు సృష్టించి.. తామే ఆ హీరోల తాలూకు ఏకైక , అధికారిక ప్రతినిధులమనే ఒక కృత్రిమ భ్రమను సామాన్య ఫ్యాన్స్‌లో కల్పిస్తున్నారు.పైకి చూసేందుకు ఈ గ్రూపులు సామాజిక సేవా కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నట్లు రంగులు అద్దుతాయి. కానీ తెరవెనుక అసలు కథ వేరే ఉంటుంది. సదరు హీరోకి ప్రత్యర్థులుగా భావించే రాజకీయ నేతలపై బురదజల్లడం, ఒక రాజకీయ పార్టీకి అనుకూలంగానూ, మరో పార్టీకి వ్యతిరేకంగానూ నర్మగర్భంగా పోస్టులు పెట్టడం వీరి అసలు వ్యాపకం. చివరికి ఈ అనధికార గ్రూపులే మీడియాలోనూ, సోషల్ మీడియాలోనూ సదరు హీరోల పొలిటికల్ ఎంట్రీపై తప్పుడు వార్తలను , పుకార్లను లేవనెత్తుతూ ప్రజల్లో గందరగోళాన్ని సృష్టిస్తున్నాయి.ఇలాంటి ప్రచారాల వెనుక రాజకీయ శక్తుల పరోక్ష హస్తం, వారి ఐటీ విభాగాల ఆర్థిక అండదండలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఒక స్టార్ హీరో ఇమేజ్, ఆయనకున్న లక్షలాది మంది ఫ్యాన్స్ ఓట్ బ్యాంక్‌ను తమ వైపు తిప్పుకోవడానికి లేదా వారిని చీల్చడానికి పొలిటికల్ పార్టీలు ఈ అనధికార అసోసియేషన్లను ఒక సాధనంగా వాడుకుంటున్నాయి. తాము ఏ రాజకీయ పక్షానికి చెందినవారము కాదని, పూర్తి స్థాయిలో సినిమాలకే పరిమితమని ఆయా హీరోల పీఆర్ టీమ్స్ ఎన్నిసార్లు అధికారిక ప్రకటనలతో క్లారిటీ ఇచ్చినప్పటికీ.. ఈ ముఠాలు మాత్రం పదే పదే పాత అబద్ధాలనే కొత్త సీసాలో పెట్టి వదులుతున్నాయి.నిజాయితీ గల అభిమానం ఎప్పుడూ తన హీరో ఎదుగుదలను కోరుకుంటుంది తప్ప.. వారి వ్యక్తిగత, వృత్తిపరమైన ప్రయాణాన్ని సంక్షోభంలోకి నెట్టదు. కేవలం సొంత పొలిటికల్ మైలేజ్ కోసం, తమ చేతిలో ఉన్న డిజిటల్ నెట్‌వర్క్‌ల ద్వారా హీరోల క్రేజ్‌ను వ్యాపారంగా మార్చుకునే ఈ స్వార్థపూరిత వ్యూహాలను సామాన్య నెటిజన్లు సైతం గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ పొలిటికల్ మైండ్ గేమ్‌లకు ఎండ్ కార్డ్ పడకపోతే.. నష్టపోయేది కేవలం పరిశ్రమ మాత్రమే కాదు, ఆయా హీరోల నైతిక విలువలు కూడా. అసలైన అభిమానులు దీన్ని గుర్తిస్తారని అంటున్నారు.

## సేనలో చేరికలు ఎప్పుడు

**హైదరాబాద్ :** తెలంగాణ రక్షణ సేన కవిత పార్టీ పెట్టి నాలుగు నెలలు కావస్తుంది. అయితే ఇప్పటి వరకూ ఎవరూ ఆ పార్టీలో చేరలేదు. ఒకరు ఇద్దరు మినహా కవిత పార్టీలోకి వచ్చేందుకు పెద్దగా ఉత్సాహం చూపడం లేదు. కేసీఆర్ తనయగా కవిత కొత్త పార్టీలో బీఆర్ఎస్ నుంచి పెద్దయెత్తున వలసలు ఉంటాయని భావించారు. కవిత కూడా ఇదే అంచనా వేశారు. కవిత కూడా ఇదే విషయాన్ని చెప్పారు. బీఆర్ఎస్ నేతలు అనేక మంది తనతో టచ్ లో ఉన్నారని చెప్పడంతో ఎవరెవరు చేరతారన్న ఉత్కంఠ అందరిలోనూ నెలకొంది. ఈ ఏడాది ఏప్రిల్ నెలలో కవిత తెలంగాణ రక్షణ సేన పార్టీ ప్రకటించారు. ఈ సభలోనే తన అజెండాను ప్రకటించారు. అయితే నాలుగు నెలలవుతున్నప్పటికీ బీఆర్ఎస్ నేతలు ఎవరూ చేరకపోవడంతో ఒకింత ఆమె సమాధానం చెప్పుకోలేని పరిస్థితి ఏర్పడింది. గతంలో ఉన్న వారే ఎక్కువ మంది కవిత పార్టీలో ఉన్నారు. గతంలో తెలంగాణ జాగృతి సంస్థలో కీలకంగా ఉన్న వారు మాత్రమే తెలంగాణ రక్షణ సేనలోనూ కీలక భూమిక పోషిస్తున్నారు. చెప్పుకోదగ్గ నేతలు ఎవరూ పార్టీలో చేరలేదు. అయితే కవిత అనుచరులు మాత్రం ఎన్నికలకు ఇంకా సమయం ఉంది కాబట్టి వేచి చూసి వస్తారని చెబుతున్నారు. మొన్నటి వరకూ కవిత పార్టీలో చేరడానికి కొందరు ఉత్సాహం చూపారు. అందుకు సిద్ధమయ్యారని కూడా తెలిసింది. తమ అనుచరులతో సమావేశం ఏర్పాటు చేసుకుని కవిత పార్టీలోకి వెళ్లాలని నిర్ణయించుకున్నారు.. కానీ కవిత ఎప్పుడైతే ఇక తాను బీఆర్ఎస్ లోకి వెళ్లేది లేదని తెగేసి చెప్పారో.. అప్పుడు వెనక్కు తగ్గినట్లు సోషల్ మీడియాలో ఎక్కువ కామెంట్స్ వినిపిస్తున్నాయి. కవిత బీఆర్ఎస్ లో చేరితే ఆమె పార్టీ కూడా అందులో విలీనమయితే తమకు ఉపయోగముంటుందని కొందరు అంచనా వేసి వెళదామనుకున్నారు. తాను వెళ్లనని చెప్పడంతో ఇక అక్కడకు వెళ్లి రాజకీయంగా నష్టపోతామేమోనన్న ఆందోళనతో వెనక్కు తగ్గుతున్నారు. మరొకవైపు కవిత త్వరలోనే పాదయాత్ర చేయడానికి సిద్ధమవుతున్నారు. కవిత పార్టీకి కొంత హైప్ వస్తే అప్పుడు చేరికలు వస్తాయని, ఇక ఎన్నికల సమయంలో టిక్కెట్లు రాని వారు బీఫారాలు తీసుకోవడానికి తెలంగాణ రక్షణ సేన వద్దకు వస్తారన్న అంచనాలు కూడా ఉన్నాయి. మొత్తం మీద నాలుగు నెలల నుంచి కవిత పార్టీలో చేరికలు లేకపోవడం రాజకీయంగా హాట్ టాపిక్ గా మారింది.

## తెలంగాణలో పర్మనెంట్ రెసిడెంట్ సర్టిఫికెట్




**హైదరాబాద్:** తెలంగాణలో కర్ణాటక రాష్ట్రం తరహాలో శాశ్వత నివాస ధ్రువీకరణ పత్రం విధానాన్ని ప్రవేశపెట్టేలా రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా యోచిస్తోందని ప్రభుత్వ సలహాదారు మహ్మద్ అలీ షబ్బీర్ వెల్లడించారు. ఈ కొత్త విధానం సాధ్యసాధ్యాలను సమగ్రంగా పరిశీలించడానికి ఒక మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు.ప్రస్తుతం రాష్ట్రంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో తెలంగాణలో దీర్ఘకాలంగా నివసిస్తున్న ప్రజలు తమ శాశ్వత నివాసాన్ని సులభంగా నిరూపించుకోవడానికి వీలుగా ఒక ప్రామాణిక ప్రభుత్వ పత్రాన్ని తీసుకురావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి షబ్బీర్ అలీ వినతిపత్రం సమర్పించారు.షబ్బీర్ అలీ అందించిన ఈ ప్రతిపాదనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులతో ప్రాథమికంగా చర్చించారు. కర్ణాటకలో అమలులో ఉన్న పి.ఆర్.సి విధానాన్ని, దాని ఫ్రేమ్‌వర్క్‌ను అధ్యయనం చేసి తెలంగాణలో కూడా అలాంటి వ్యవస్థను తీసుకురావడానికి ఉన్న అవకాశాలను పరిశీలించేందుకు క్యాబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేయాలని సీఎం భావిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం.. ఓటర్ల వెరిఫికేషన్ సమయంలో పరిశీలించదగిన పత్రాల జాబితాలో రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసే శాశ్వత నివాస ధ్రువీకరణ పత్రం కూడా ఒకటని షబ్బీర్ అలీ గుర్తుచేశారు. తెలంగాణ ప్రభుత్వం పూర్తి పరిశీలన తర్వాత అధికారికంగా జారీ చేసే పి.ఆర్.సి, ఓటర్లు తమ అర్హతను నిరూపించుకోవడానికి ఒక బలమైన మద్దతు పత్రంగా ఉపయోగపడుతుందని వివరించారు.ఈ కొత్త నివాస ధ్రువీకరణ పత్రం వస్తే చాలా ప్రయోజనకరంగా ఉండనుంది. 2002 నాటికి ఓటు హక్కు వయసు లేని వారికి ఇది నివాస ఆధారంగా మారుతుంది. వివాహం తర్వాత పేర్లు, చిరునామాలు మారిన మహిళలకు ఇది ఎంతో ఉపయోగపడుతుంది. ఒక నియోజకవర్గం లేదా జిల్లా నుండి మరొక ప్రాంతానికి మారిన కుటుంబాలకు నివాస ధ్రువీకరణ సులువవుతుంది. పాత రికార్డులలో పేర్ల స్పెల్లింగులు లేదా అనువాద లోపాల వల్ల తమ వివరాలను కనుగొనలేకపోతున్న నివాసితులకు ఈ పత్రం ద్వారా మేలు జరుగుతుంది.

# పార్లమెంట్ సమావేశాలకు సర్వం సిద్ధం

పార్లమెంటు వర్షాకాల సమావేశాలు సోమవారం నుంచి జరగనున్నాయి. ఆగస్టు 13 వరకు కొనసాగనున్న ఈ సమావేశాల్లో ప్రవేశపెట్టేందుకు కేంద్రం 8 బిల్లులను సిద్ధం చేసింది. ముఖ్యంగా సోమవారమే పార్లమెంట్ ముందుకు రెండు కీలక బిల్లులు రానున్నాయి. సుప్రీంకోర్టు న్యాయ మూర్తుల సంఖ్య 33 నుంచి 37 కు పెంచుతూ రూపొందించిన బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టనుంది. వందేమాతరం గేయానికి జాతీయగీతం హోదా కల్పిస్తూ రూపొందించిన బిల్లును కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాజ్యసభలో ప్రవేశపెట్టనున్నారు. ఈ క్రమంలోనే సమావేశాలు సజావుగా సాగేందుకు అన్ని పార్టీలు సహకరించాలని కేంద్రం కోరింది. మరోవైపు అయోధ్య రామమందిరం విరాళాల దుర్వినియోగం, నీట్ పేపర్ లీకేజీ సహా పలు కీలక అంశాలపై ప్రభుత్వాన్ని నిలదీస్తామని విపక్షాలు ప్రకటించాయి. ఈ మేరకు కేంద్రం నిర్వహించిన అఖిలపక్ష భేటీలో తమ వైఖరిని స్పష్టం చేశాయి. దీంతో పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు వాడీవేడీగా సాగనున్నాయి.



**రాజ్?నాథ్ అధ్యక్షతన అఖిల పక్ష సమావేశం**

అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్లతో రక్షణ మంత్రి రాజ్ నాథ్ అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా సహా 40 రాజకీయ పార్టీలకు చెందిన 58 మంది నాయకులు హాజరయ్యారు. ఈ భేటీలో అయోధ్య రామమందిరం విరాళాల దుర్వినియోగం, నీట్ పేపర్ లీక్, పెట్రోల్‌లో ఈ20 ఇంధన మిశ్రమం వంటి అంశాలపై పార్లమెంట్‌లో చర్చ జరపాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. మణిపుర్‌లో పరిస్థితులపైనా చర్చించాలని కోరినట్లు కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగోయ్ తెలిపారు. సోనమ్ వాంగ్‌చుక్ చేస్తోన్న నిరసనపై కూడా చర్చ జరగాలని సమాజ్‌వాదీ పార్టీ డిమాండ్ చేసింది. మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రస్తుతమున్న 543 లోక్‌సభ స్థానాల బలంతోనే అమలు చేయాలని డీఎంకే కోరింది. అటు పార్లమెంట్ ఎంత బాగా పనిచేస్తే దేశానికి అంత ఎక్కువ ప్రయోజనం చేకూరుతుందని అఖిలపక్ష భేటీలో పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు పేర్కొన్నారు. ఉభయ సభల్లో విపక్షాల అభిప్రాయాలను వింటామని స్పష్టం చేశారు. విపక్షాలు కూడా తమ వాదనలను వింటారని ఆశిస్తున్నామని కిరణ్ రిజిజు ఆశాభావం వ్యక్తం చేశారు. సానుకూల చర్చల తర్వాత ప్రభుత్వం తీసుకొచ్చే బిల్లులకు అన్ని పార్టీలు మద్దతు ఇవ్వాలని కోరారు. ప్రస్తుతం ఎనిమిది బిల్లుల జాబితా మాత్రమే ఉందని తెలిపారు. అదనంగా మరే బిల్లును ప్రవేశపెట్టాల్సి వచ్చినా ముందుగా బిజినెస్ అడ్వైజరీ కమిటీ (బీఏసీ)లో చర్చించి, ప్రతిపక్షాలకు సమాచారం ఇచ్చిన తర్వాతే ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. జీరో అవర్, ప్రత్యేక ప్రస్తావనలు వంటి అంశాలు సాధారణ పార్లమెంటరీ ప్రక్రియలో భాగమేనని, ప్రతి సభ్యుడికి వాటిపై మాట్లాడే హక్కు ఉంటుందని చెప్పారు.

**వాడీవేడీగా అఖిలపక్ష సమావేశం**

అయితే ఈ అఖిలపక్ష భేటీ వాడీవేడిగా సాగింది. సమావేశం ప్రారంభమైన కొద్దిసేపటికే కాంగ్రెస్, టీఎంసీ, సమాజ్‌వాదీ పార్టీ, డీఎంకే, జేఎంఎం, నేషనల్ కాన్ఫరెన్స్, శివసేన (యూబీటీ), ఆమ్‌ఆద్మీ, వామపక్ష పార్టీలు వాకౌట్ చేశాయి. 20 మంది తిరుగుబాటు ఎంపీలకు ఆహ్వానం పంపడంపై టీఎంసీ నిరసన తెలిపింది. తిరుగుబాటు ఎంపీల విలీనానికి స్పీకర్ ఆమోదం తెలపలేదని టీఎంసీ ఎంపీ మహువా మొయిత్రా పేర్కొన్నారు. టేబుల్ ఆఫీస్ జాబితాలో టీఎంసీ బలం 28గా ఉందన్నారు. 91వ సవరణ తర్వాత ప్రత్యేక కూటమికి ఆస్కారం లేదని వివరించారు. రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకే వాకౌట్ చేశామని కాంగ్రెస్ ఎంపీ ప్రమోద్ తివారీ తెలిపారు. తుది నిర్ణయం తీసుకోకుండా టీఎంసీ సంఖ్యాబలం అంచనా వేయడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. కాసేపటికి విపక్ష ఎంపీలు మళ్లీ సమావేశానికి తిరిగొచ్చారు.

# బూతులు, తిట్లు, అసభ్య పదజాలం వాడడం 'అశ్లీలత' కాదు

బూతు మాటలు, దూషణలు, అసభ్య పదజాలం ఉపయోగించినంత మాత్రాన, అవి ఎంత అభ్యంతరకరంగా లేదా సభ్యత లేనివిగా ఉన్నప్పటికీ 'అశ్లీలత' నేరం కిందకు రావని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. భారత శిక్షా స్మృతి (ఐపీసీ)లోని సెక్షన్? 294 కింద ట్రయర్? కోర్టు తనకు విధించిన శిక్షను హైకోర్టు సమర్థించడాన్ని సవాల్? చేస్తూ ఓ వ్యక్తి సుప్రీం కోర్టును ఆశ్రయించాడు. దీనిపై విచారణ చేపట్టిన జస్టిస్? సంజయ్? కరోల్?, జస్టిస్? విపుల్ ఎం.పంచోలీలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం, "కేవలం తిట్టడం లేదా అసభ్య పదజాలం వాడడం మాత్రమే ఐపీసీ సెక్షన్ 294 కింద అశ్లీలత నేరంగా మారదు" అని పేర్కొంది. "ఒక మాటను అశ్లీలమైనదిగా పరిగణించాలంటే, అది కామ ప్రకోపాన్ని కలిగించేదిగా, కామవాంఛలను రేకెత్తించేదిగా ఉండాలి. దానిని వినే లేదా చూసే వారి మనస్సులను భ్రష్టు పట్టించేలా, చెడగొట్టేలా ఉండాలి. ఈ ప్రమాణాల ప్రకారం పరిశీలిస్తే, ఫిర్యాదులో పేర్కొన్న ఆరోపణలన్నీ నిజమేనని పూర్తిగా అంగీకరించినప్పటికీ, ఆ మాటలను అశ్లీలమైనవిగా పరిగణించలేము. ఇలాంటి మాటలు ఎంత దూషణతో కూడినవి, వినడానికి వీలులేనివి లేదా సభ్యత లేనివి అయినప్పటికీ, ఇవి ఐపీసీ సెక్షన్? 294 (బి) పరిధిలోకి రావు" అని సుప్రీంకోర్టు పేర్కొంది. "ఈ బూతు మాటలు, అసభ్య పదజాలం వాడకం వల్ల బహిరంగ ప్రదేశంలో ఇతరులకు, ముఖ్యంగా ఫిర్యాదుదారునికి తీవ్ర అసౌకర్యం లేదా ఇబ్బంది కలిగిందని ఎక్కడా రుజువు కాలేదు. ఈ సెక్షన్‌కు ఇది అత్యంత కీలకమైన నిబంధన. ఇది లేనప్పుడు, ఐపీసీ సెక్షన్ 294 (బి) కింద నేరం జరిగినట్లు పరిగణించలేము" అని ధర్మాసనం స్పష్టం చేసింది.



**కేసు నేపథ్యం**

తమిళనాడులో 2017 ఆగస్టులో ఒక వ్యవసాయ భూమి గురించి వివాదం చెలరేగింది. ఆ సమయంలో పిటిషనర్?కు, అతడి బావమరిదికి మధ్య వాగ్వాదం జరిగింది. రెండు రోజుల తర్వాత, అదే భూమి విషయమై మేనల్లుడితో పిటిషనర్ మళ్లీ గొడవ పడ్డాడు. దీనితో ఆయన బావమరిది జోక్యం చేసుకున్నాడు. కోపంతో పిటిషనర్? తన బావమరిదిని అసభ్య పదజాలంతో, కులం పేరుతో దూషించాడు. దీనితో ట్రయల్ కోర్టు ఐపీసీ సెక్షన్? 294 (బి) అశ్లీలత, సెక్షన్ 326 (తీవ్రంగా గాయపరచడం), 506 (ఐఐ) (క్రిమినల్ బెదిరింపు)తో పాటు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టం కింద దోషిగా తేల్చింది. దీనితో పిటిషనర్? మద్రాస్? హైకోర్టును ఆశ్రయించారు. మద్రాస్? హైకోర్టు ఎస్సీ, ఎస్టీ చట్టం కింద ఆరోపణల నుంచి పిటిషనర్?ను నిర్దోషిగా విడుదల చేసింది. కానీ ఐపీసీ సెక్షన్ల కింద విధించిన శిక్షలను మాత్రం సమర్థించింది. ఈ నేపథ్యంలోనే సదరు పిటిషనర్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

**పోక్సో దుర్వినియోగం**

మరో కేసు విచారణ సందర్భంగా, పరస్పరం ప్రేమించుకున్న అమ్మాయి, అబ్బాయి కలిసి వెళ్లిపోకుండా రాష్ట్రం ఎలా అడ్డుకోగలదని సుప్రీం కోర్టు ప్రశ్నించింది. యుక్త వయసులో పరస్పర సమ్మతితో ఏర్పడే ప్రేమ సంబంధాలపై పోక్సో (పోక్సో) చట్టం నిబంధనల్ని దుర్వినియోగం చేస్తున్న ఘటనలు పెరిగిపోతున్నాయని సర్వోన్నత న్యాయస్థానం ఆందోళన వ్యక్తం చేసింది. పిల్లలపై లైంగిక దాడులు, లైంగిక దోపిడీని అరికట్టేందుకు తీసుకొచ్చిన చట్టాన్ని ప్రతి ప్రేమ వ్యవహారానికి వర్తింపజేయడం సరైనదేనా? అని ప్రశ్నించింది. న్యాయమూర్తులు జస్టిస్ బి.వి. నాగరత్న, జస్టిస్ ఆర్. మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం, యుక్తవయస్కుల గోప్యత హక్కులకు సంబంధించిన కేసును సుమోటోగా విచారణ చేస్తూ ఈ కీలక వ్యాఖ్యలు చేసింది. 15 నుంచి 18 ఏళ్ల మధ్య వయసు అత్యంత సున్నితమైన దశ అని, ఈ వయసులో యువతలో సహజంగానే ఆకర్షణలు, భావోద్వేగాలు, ప్రేమ సంబంధాలు ఏర్పడుతుంటాయని కోర్టు వ్యాఖ్యానించింది.

# నాగాలాండ్‌లో కొండచరియలు విరిగిపడి 8మంది మృతి

నైరుతి రుతపవనాల ప్రభావంతో దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో భారీ వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న కుండపోత వర్షాలు, ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడిన ఘటనల్లో దేశవ్యాప్తంగా సుమారు 30 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. రాబోయే వారం రోజు పాటు ఉత్తర, ఈశాన్య రాష్ట్రాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ వెల్లడించింది. భారీ వర్షాలకు ఈశాన్య రాష్ట్రాలు అతలాకుతలమయ్యాయి. నాగాలాండ్ మోన్ జిల్లాలో ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడి 8 మంది మృతి చెందారు. డజన్ల కొద్ది గల్లంతయ్యారు. పది నుంచి పదిహేను ఇళు ల్లు దెబ్బతినగా శిథిలాల కింద మరింత మంది ఉండవచ్చని అధికారులు భావిస్తున్నారు. శిథిలాల కింద చిక్కుకున్న వారిని బయటకు తీసేందుకు రెస్క్యూ సిబ్బంది సహాయ చర్యలను ముమ్మరం చేశాయి. నీటి ఉధ్ధృతి ఎక్కువగా ఉండడంతో సహాయక చర్యలకు ఆటంకం కలుగుతున్నట్లు తెలుస్తోంది. భారీ వర్షాల కారణంగా అసోం గువాహటిలోని ఖార్ఘులి ప్రాంతంలో కొండచరియలు విరిగిపడ్డాయి. కొండ పైభాగంలో ఉన్న ఓ రక్షణ గోడ ఒక్కసారిగా కుప్పకూలింది. పలు వాహనాలు ధ్వంసమయ్యాయి. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. పశ్చిమ బెంగాల్‌లో కూడా రాబోయే రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. డార్జిలింగ్, కాలింపాంగ్, జల్‌పాయ్‌గుడీ , అలీపుర్‌దువార్, కూచ్ బెహర్ జిల్లాల్లో తీస్తా, తోర్సా, జల్దఖా, రైడక్ నదుల నీటిమట్టాలు ప్రమాదకరంగా పెరిగే అవకాశం ఉందని హెచ్చరించింది.

హిమాచల్‌ప్రదేశ్‌లోని పలు జిల్లాల్లో భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని శిమ్లా వాతావరణ కేంద్రం 'రెడ్ అలర్ట్' జారీ చేసింది. దీంతో అన్ని ప్రభుత్వ శాఖలు అప్రమత్తమయ్యాయి. వాతావరణ కేంద్రం చంబా, కాంగ్రా, మండి, సిర్మౌర్, కులు జిల్లాలకు రెడ్ అలర్ట్ హెచ్చరికలను జారీ చేసింది. శనివారం సాయంత్రం నుంచి రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిశాయి. ధర్మశాలలో అత్యధికంగా 82.2 మి.మీ వర్షపాతం నమోదైంది. వాతావరణ శాఖ లెక్కల ప్రకారం, ఒక రోజులో 115.6 నుంచి 204.5 మి.మీ మధ్య కురిసే వర్షాన్ని 'చాలా భారీ వర్షం'గా, 204.5 మి.మీ కంటే ఎక్కువ కురిసే వర్షాన్ని 'అత్యంత భారీ వర్షం'గా పరిగణిస్తారు. ప్రజలు అనవసర ప్రయాణాలను నివారించాలని, కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉన్న ప్రాంతాలకు దూరంగా ఉండాలని అధికారులు కోరారు. ఏదైనా అత్యవసర పరిస్థితి ఏర్పడితే రాష్ట్ర అత్యవసర హెల్ప్‌లైన్ నంబర్ 1070 లేదా జిల్లా అత్యవసర హెల్ప్‌లైన్ నంబర్ 1077 ను సంప్రదించాల్సిందిగా అధికారులు కోరారు. ఉత్తరాఖండ్‌ను భారీ వర్షాలు వణికిస్తున్నాయి. హరిద్వార్ జిల్లాలో పిడుగులు పడి ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. ఎడతెరిపి లేని వానలు, కొండచరియలు విరిగిపడిన వంటి ఘటనలతో రాష్ట్రవ్యాప్తంగా 84 రహదారులు దెబ్బతిన్నాయని అధికారులు తెలిపారు. కుంభవృష్టి వర్షాలకు రిస్పానా నది నీటిమట్టం ప్రమాదకర స్థాయికి చేరుకుంది. ఫలితంగా దాలన్‌వాలా సహా పలు లోతట్టు ప్రాంతాలు పూర్తిగా జలమయమయ్యాయి. రానున్న కొన్ని రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ హెచ్చరికలతో ఉత్తరాఖండ్‌లోని 10 జిల్లాలకు అధికార యంత్రాంగం రెడ్, ఆరెంజ్ అలెర్ట్‌లు జారీ చేసింది. అటు జమ్మూ కాశ్మీర్‌లో భారీ వర్షాలు పెను విషాదాన్ని నింపాయి. సరిహద్దు జిల్లాలైన పూంచ్, రాజౌరీలో ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడిన ఘటనల్లో 17 మంది మృతి చెందారు. పదుల సంఖ్యలో ప్రజలు గల్లంతయ్యారు. వరదల్లో చిక్కుకున్న పలువురిని రెస్క్యూ సిబ్బంది సురక్షితంగా రక్షించారు. ఆకస్మిక వరదలకు ఇళ్లు, కార్లు, రహదారులు దెబ్బతిన్నాయి. భారీ వర్షాలకు చినాబ్ నది ఉధ్ధృతంగా ప్రవహిస్తోంది. భారీగా వరద వచ్చి చేరుతుండటంతో సలాల్ డ్యామ్ గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. డ్యామ్ నుంచి చినాబ్ నది పరవళ్లు తొక్కుతూ దిగువకు ప్రవహిస్తోంది. జమ్మూకశ్మీర్‌లో నెలకొన్న విపత్కర పరిస్థితుల దృష్ట్యా సీఎం ఒమర్ అబ్దుల్లా తన దిల్లీ పర్యటనను రద్దు చేసుకున్నారు. వరద ప్రభావిత జిల్లాల్లో తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వరదల కారణంగా నష్టపోయిన కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో పహల్గామ్, బల్తాల్ మార్గాల్లో అమర్‌నాథ్ యాత్రను అధికారులు తాత్కాలికంగా నిలిపివేశారు. అమర్‌నాథ్ యాత్ర అకస్మాత్తుగా నిలిచిపోవడంతో ప్రధాన రహదారుల్లో కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయి భారీ ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. బల్తాల్, నున్వాన్, చందన్‌వాడి బేస్ క్యాంపులతో పాటు జమ్మూలోని భగవతి నగర్ యాత్రి నివాస్ నుంచి భక్తులు ముందుకు వెళ్లకుండా నిషేధం విధించారు. ప్రతికూల వాతావరణం కారణంగా ప్రముఖ పుణ్యక్షేత్రం మాతా వైష్ణోదేవి యాత్రను కూడా అధికారులు తాత్కాలికంగా నిలిపివేశారు.

## అఖిలపక్ష సమావేశాన్ని బహిష్కరించిన విపక్షాలు

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలకు ముందు నిర్వహించే అఖిలపక్ష సమావేశం వివాదంలో చిక్కుకుంది. తృణమూల్ కాంగ్రెస్‌కు చెందిన రెబల్ ఎంపీలు ఏర్పాటు చేసిన నేషనలిస్ట్ సిటిజన్స్ పార్టీ ఆఫ్ ఇండియా (ఎన్‌సీపీఐ)కి ఆహ్వానం పంపడాన్ని నిరసిస్తూ ప్రతిపక్ష పార్టీలు సమావేశాన్ని బహిష్కరించాయి. గుర్తింపులేని పార్టీని అఖిలపక్ష సమావేశానికి ఎలా పిలిచారని ప్రశ్నించాయి. తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ సౌగత రాయ్ ఈ నిర్ణయంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. స్పీకర్ అధికారిక గుర్తింపు లేని పార్టీకి సమావేశంలో చోటు కల్పించడం సరికాదన్నారు. పార్లమెంట్ అధికారిక వెబ్‌సైట్‌లో ఇప్పటికీ ఆ పార్టీ ఎంపీలు తృణమూల్ సభ్యులుగానే నమోదై ఉన్నారని గుర్తు చేశారు. అలాంటి పరిస్థితుల్లో వారికి ప్రత్యేక పార్టీ హోదాతో ఆహ్వానం పంపడం అర్థం కావడం లేదని వ్యాఖ్యానించారు. తృణమూల్‌కు చెందిన సుమారు 20 మంది రెబల్ ఎంపీలు ఇటీవల నేషనలిస్ట్ సిటిజన్స్ పార్టీ ఆఫ్ ఇండియాలో చేరారు. అయితే ఆ పార్టీకి ఇంకా అధికారిక గుర్తింపు లభించలేదు. ఈ అంశమే ఇప్పుడు అఖిలపక్ష సమావేశం చుట్టూ రాజకీయ చర్చకు దారి తీసింది. మరోవైపు ఎన్‌సీపీఐ పార్లమెంటరీ పక్ష నేత కాకోలి ఘోష్ దస్తిదార్ స్పందించారు. తమ పార్టీకి అఖిలపక్ష సమావేశంలో పాల్గొనే అవకాశం కల్పించినందుకు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. పార్లమెంట్‌లో తమ అభిప్రాయాలు వినిపించే అవకాశంగా దీన్ని భావిస్తున్నట్లు పేర్కొన్నారు.

## చారిత్రక పర్యటనకు రాష్ట్రపతి..

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వారం రోజుల విదేశీ పర్యటనకు ఆదివారం బయల్దేరారు. తూర్పు ఐరోపాలోని మాల్డోవా, నార్త్ మాసిడోనియా, రొమేనియా దేశాల్లో ఆమె పర్యటించనున్నారు. భారత రాష్ట్రపతి మాల్డోవా, నార్త్ మాసిడోనియాలకు వెళ్లడం ఇదే తొలిసారి కావడం ఈ పర్యటనకు చారిత్రక ప్రాధాన్యాన్ని ఇచ్చింది. అలాగే, మూడు దశాబ్దాల తర్వాత భారత రాష్ట్రపతి రొమేనియాలో పర్యటించనున్నారు. జులై 19 నుంచి 25 వరకు సాగే ఈ పర్యటనలో భాగంగా మూడు దేశాలతో ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసుకోవడంపై దృష్టి సారిస్తారు. వాణిజ్యం, పెట్టుబడులు, టెక్నాలజీ, వ్యవసాయం, విద్య, వైద్య ఆరోగ్య రంగాల్లో సహకారాన్ని పెంచుకోవడమే లక్ష్యంగా చర్చలు జరుపుతారు. పర్యటన తొలి అంకంలో మాల్డోవా అధ్యక్షురాలు మైయా సాండు ఆహ్వానం మేరకు ఆ దేశంలో పర్యటిస్తారు. అనంతరం నార్త్ మాసిడోనియాకు వెళతారు. ఈ రెండు దేశాల్లోని అధ్యక్షులు, పార్లమెంట్ స్పీకర్లతో రాష్ట్రపతి ముర్ము సమావేశమవుతారు. అక్కడి వ్యాపార ఫోరమ్‌లలో ప్రసంగించడంతో పాటు ప్రవాస భారతీయులతోనూ భేటీ అవుతారు. పర్యటన చివరి అంకంలో భాగంగా జులై 23 నుంచి 25 వరకు రొమేనియాలో పర్యటిస్తారు. ఈ పర్యటనతో ఆయా దేశాలతో భారత సంబంధాలకు కొత్త ఊపు వస్తుందని విదేశాంగ శాఖ ఆశాభావం వ్యక్తం చేసింది. పెట్టుబడి అవకాశాలను పరిశీలించేందుకు రాష్ట్రపతి వెంట ఉన్నతస్థాయి వ్యాపార ప్రతినిధి బృందం కూడా ఈ పర్యటనలో పాల్గొంటోంది.

## ఇకపై రామ్, రహీమ్, రాబిన్‌లకు సమాన హక్కులు



ఉమ్మడి పౌర స్మృతి (యూసీసీ)తో ఇకపై రామ్, రహీమ్, రాబిన్‌లకు సమాన హక్కులు లభిస్తాయని మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్ వ్యాఖ్యానించారు. మధ్యప్రదేశ్ కేబినెట్ ఆదివారం యూసీసీ ముసాయిదా బిల్లుకు ఆమోదం తెలిపిన నేపథ్యంలో ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. సోమవారం నుంచి ప్రారంభం కానున్న రాష్ట్ర శాసనసభ వర్షాకాల సమావేశాల్లో ఈ బిల్లును ప్రవేశపెట్టనున్నామని తెలిపారు. మధ్యప్రదేశ్ కేబినెట్ ఉమ్మడి పౌర స్మృతి బిల్లు, 2026కు ఏకగ్రీవంగా, హృదయపూర్వకంగా ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా నా కేబినెట్ సహచరులకు, మీ అందరికీ నా అభినందనలు తెలియజేస్తున్నాను. రాజ్యాంగబద్ధమైన సమానత్వానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఈ బిల్లు చారిత్రక భారతీయ సంస్కృతికి, విలువలకు కట్టుబడి ఉంది. జులై 20 నుంచి ప్రారంభం కానున్న శాసనసభ సమావేశాల్లో ఈ యూసీసీ బిల్లును ప్రవేశపెడతాం."

**ప్రజల మద్దతుతోనే!**

ఉమ్మడి పౌర స్మృతికి ప్రజల నుంచి భారీ మద్దతు లభిస్తోందని, రాష్ట్ర జనాభాలో 93 శాతం కంటే ఎక్కువ మంది ఈ చట్టానికి మద్దతు ఇస్తున్నారని సీఎం మోహన్ యాదవ్ అన్నారు. ముస్లిం సమాజం నుంచి వచ్చిన ఫీడ్?బ్యాక్?కు సంబంధించిన డేటాను ప్రస్తావిస్తూ, ఆ సమాజంలోని మెజారిటీ మహిళలు ఈ యూసీసీ చట్టానికి అనుకూలంగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. "మా డేటా ప్రకారం, 80 శాతం మంది ముస్లిం మహిళలు, 40 శాతం ముస్లిం పురుషులు ఒకే విధమైన ఉమ్మడి చట్టం ఉండాలని విశ్వసిస్తున్నారు. మాకు 3 కోట్ల సందేశాలు (రామీ) వచ్చాయి. మేము ప్రింట్?, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియా ద్వారా కూడా ప్రజాభిప్రాయాన్ని సేకరించాం. నేను స్వయంగా వివిధ ర్యాలీలు, సభల ద్వారా ప్రజల నుంచి నేరుగా అభిప్రాయాలను కోరాను. ఏప్రిల్? 24న ఒక ఏడుగురు సభ్యుల కమిటీని ఏర్పాటు చేశాం. అందరి నుంచి సూచనలను ఆహ్వానించాం. యూసీసీ ఇప్పటికే అమలులో ఉన్న రాష్ట్రాలపై కూడా మేము అధ్యయనం చేశాం. మాకు మొత్తం 9.58 లక్షల సూచనలు వచ్చాయి. రాష్ట్రంలోని 93.54 శాతం మంది ప్రజలు ఈ చట్టానికి మద్దతు ఇచ్చారు" అని సీఎం మోహన్ యాదవ్ అన్నారు. సమాజంలోని వివక్షను తొలగించడానికి, అన్ని వర్గాలను ఒకే చట్టపరమైన ఛత్రం కిందికి తీసుకురావడానికి ఈ యూసీసీ చట్టాన్ని రూపొందించినట్లు ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ స్పష్టం చేశారు. "సమాజంలో ఎలాంటి వివక్ష లేకుండా ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు లభించేలా చూస్తామని మేము సంకల్పం తీసుకున్నాం. అది రామ్ అయినా, రహీమ్ అయినా, రవీందర్ అయినా, రాబిన్ అయినా– ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు కల్పించాలి" అని ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ పేర్కొన్నారు.

కాంగ్రెస్?పై విమర్శలు

"కమిటీ ముందు బీజేపీ, ఆమ్? ఆద్మీ పార్టీ, వామపక్ష పార్టీలు తమ అభిప్రాయాలను వెల్లడించాయి. కానీ ప్రతి అంశాన్ని హిందూ–ముస్లిం, ఓటు బ్యాంకు రాజకీయాల కోణంలో చూసే కాంగ్రెస్ మాత్రం తన అభిప్రాయాలు చెప్పకుండా దూరంగా ఉంది" అని ముఖ్యమంత్రి విమర్శించారు. వివాహం, సహజీవనం, దత్తత, సరోగసీ, ఏఆర్?టీ ద్వారా జన్మించిన పిల్లలందరికీ ఈ చట్టం సమాన చట్టపరమైన హోదాను కల్పిస్తుందని యాదవ్? పేర్కొన్నారు.

గిరిజనులకు మినహాయింపు

మధ్యప్రదేశ్?లో యూసీసీ ముసాయిదాను రూపొందించడానికి ప్రభుత్వం నియమించిన కమిటీకి సుప్రీంకోర్టు రిటైర్డ్? జడ్జి జస్టిస్? రంజనా ప్రకాశ్? దేశాయ్ నేతృత్వం వహించారు. ఈ కమిటీ ఇటీవల ముఖ్యమంత్రికి తన నివేదికను సమర్పించింది. షెడ్యూల్? తెగలను (ఆదివాసీలను) దీని పరిధి నుంచి మినహాయించాలని ఈ నివేదిక సిఫారసు చేసింది. దీనితో ఈ ఉమ్మడి పౌర స్మృతి ముసాయిదా బిల్లులో గిరిజన వర్గాన్ని మినహాయించారు. ఈ ప్రతిపాదిత బిల్లులో వివాహం, విడాకులు, భరణం, వారసత్వం, సహజీవనం, దత్తత, వారసత్వం వంటి పలు అంశాలను చేర్చారు. ఈ బిల్లు ప్రకారం, ఇకపై వివాహ నమోదు తప్పనిసరి. పురుషులకు వివాహ వయస్సు 21 ఏళ్లు, మహిళలకు 18 ఏళ్లు నిండాలి. మహిళా సాధికారత, సామాజిక సామరస్యం, జాతీయ ఐక్యతను బలోపేతం చేసే లక్ష్యంతో తీసుకొచ్చిన ఈ బిల్లుకు, రాజకీయాలకు అతీతంగా మద్దతు ఇవ్వాలని అన్ని పార్టీలకు సీఎం పిలుపునిచ్చారు.

# బిజినెస్

## సానుకూలతలు కొనసాగొచ్చు

కార్పొరేట్ ఆర్థిక ఫలితాలు కీలకం
పశ్చిమాసియా పరిణామాలపై కన్ను
ముడి చమురు ధరలపైనా దృష్టి
ఈ వారం ట్రేడింగ్‌పై నిపుణుల అంచనా



ముంబై: దేశీయ స్టాక్ మార్కెట్ ఈ వారం సానుకూలంగా ట్రేడయ్యే అవకాశం ఉందని నిపుణులు భావిస్తున్నారు. దేశీయ కార్పొరేట్ ఆర్థిక ఫలితాలు, కంపెనీల యాజమాన్యాలు వెల్లడించే భవిష్యత్ వ్యాపార అంచనాలు (అవుట్‌లుక్) సూచీల కదలికలను నిర్దేశించనున్నాయి. వీటితో పాటు పశ్చిమాసియా ఉద్రిక్తతలు, ముడిచమురు ధరలు, విదేశీ ఇన్వెస్టర్ల పెట్టుబడుల సరళి, నైరుతి రుతుపవనాల పురోగతిపై మార్కెట్ వర్గాలు దృష్టి సారించవచ్చు. గత వారం చివరిలో లభించిన బలమైన రికవరీతో నిఫ్టీ కీలకమైన 24,300 స్థాయిని తిరిగి అందుకోవడం మార్కెట్లో ట్రేడింగ్ మొమెంటాన్ని పెంచింది.

### 250 కంపెనీల క్యూ1 ఆర్థిక ఫలితాలు

ట్రేడింగ్ ప్రారంభంలో మార్కెట్ ప్రధానంగా రిలయన్స్ ఇండస్ట్రీస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, కోటక్ మహీంద్రా బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్ వంటి దిగ్గజాల జూన్ క్వార్టర్ ఆర్థిక ఫలితాలకు స్పందించాల్సి ఉంటుంది. ఇక ఈ వారంలో ఇన్ఫోసిస్, వన్97 కమ్యూనికేషన్స్ (పేటీఎం), జొమాటో, ఇండిగో, మీషో, బీపీసీఎల్‌తో సహా 250కి పైగా కంపెనీలు తమ క్యూ1 ఫలితాలను విడుదల చేయనున్నాయి. ఫలితాల సీజన్ ఊపందుకోవడంతో ఇన్వెస్టర్లు స్టాక్ ఆధారిత ట్రేడింగ్‌కు మొగ్గు చూపొచ్చు. ముఖ్యంగా ఇన్ఫోసిస్ ఫలితాల నేపథ్యంలో ఐటీ సెక్టార్‌పై అందరి దృష్టి కొనసాగనుంది. ఇప్పటికే టీసీఎస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ అంచనాలకు మించిన ప్రదర్శన చేయడంతో ఐటీ రంగంపై సానుకూల సెంటిమెంట్ నెలకొంది. ఫలితాలతో పాటు కంపెనీల డిమాండ్ పరిస్థితులు, మార్జిన్లు, మూలధన వ్యయం (క్యాపెక్స్)పై యాజమాన్యాల వ్యాఖ్యలను విశ్లేషకులు నిశితంగా పరిశీలించనున్నారు.

### పశ్చిమాసియా పరిణామాలు

జోర్డాన్ దాడిలో ఇద్దరు అమెరికన్ సైనికులు మరణించిన నేపథ్యంలో, ఇరాన్‌పై అమెరికా తాజా దాడులకు దిగింది. నెల రోజుల క్రితం కుదిరిన తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందం విఫలం కావడంతో ఇరు దేశాల మధ్య శత్రుత్వం మరింత ముదిరింది. తాజా పరిణామాలపై ఇరాన్ సుప్రీం లీడర్ అయతోల్లా మొజ్తబా ఖమేనీ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. ఈ భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు రానున్న వారంలో గ్లోబల్ సెంటిమెంట్‌ను దెబ్బతీసే అవకాశం ఉంది. ఇది ఇన్వెస్టర్లలో రిస్క్--ఆఫ్ సెంటిమెంట్‌ను పెంచవచ్చు. అమెరికా--ఇరాన్ మధ్య దాడులు తీవ్రతరం కావడంతో గల్ఫ్ ప్రాంతంలో సరఫరా అడ్డంకులు తలెత్తవచ్చనే ఆందోళనలు మొదలయ్యాయి. స్ట్రెయిట్ ఆఫ్ హార్మూజ్ గుండా షిప్పింగ్ ఇబ్బందులకు తోడు, రెడ్ సీ (ఎర్ర సముద్రం) కూడా మూతపడవచ్చనే భయాలు మార్కెట్‌ను కలవరపరుస్తున్నాయి.

టెక్నాలజీ దిగ్గజం శాంసంగ్ కీలక నిర్ణయం..

# అమెరికాలో భారీగా ఉద్యోగాల కోత

ప్రముఖ టెక్నాలజీ దిగ్గజం శాంసంగ్ ఎలక్ట్రానిక్స్ అమెరికాలో తన కార్యకలాపాలను పునర్వ్యవస్థీకరించే దిశగా కీలక నిర్ణయం తీసుకుంది. న్యూజెర్సీలోని తన శాంసంగ్ ఎలక్ట్రానిక్స్ అమెరికా (ఎస్ఈఏ) ప్రధాన కార్యాలయాన్ని టెక్సాస్‌కు తరలించడంతో పాటు, పెద్ద ఎత్తున ఉద్యోగాల కోతను ప్రకటించింది. ఈ మార్పుల వల్ల వందలాది మంది ఉద్యోగులపై ప్రభావం పడనుంది. ప్రధాన కార్యాలయాన్ని న్యూజెర్సీలోని ఎంగిల్‌వుడ్ క్లిఫ్స్ నుంచి టెక్సాస్‌లోని ప్లానోకు తరలించే ప్రక్రియలో భాగంగా 739 ఉద్యోగాలపై ప్రభావం పడుతుందని శాంసంగ్ ధృవీకరించింది. వీరిలో ఎక్కువ మందికి టెక్సాస్‌కు మారేందుకు అవకాశం కల్పించగా.. ఆసక్తి చూపని వారిని విధుల నుంచి తొలగించారు. దీనికి అదనంగా టెక్సాస్‌లోని ప్లానో కార్యాలయంలో మొబైల్ విభాగంతో సహా సుమారు 100 మంది ఉద్యోగులను కూడా తొలగించినట్లు కంపెనీ అంతర్గత పత్రాల ద్వారా వెల్లడైంది. జూన్ 30న సంస్థ వ్యాప్తంగా ఉద్యోగాల కోత ఉంటుందని ఉద్యోగులకు సమాచారం అందినట్లు తెలుస్తోంది. గత కొన్ని వారాలుగా 30 మందికి పైగా సీనియర్ సేల్స్, మార్కెటింగ్ సిబ్బంది తాము కంపెనీని వీడుతున్నట్లు లింక్డ్ఇన్‌లో పోస్టులు పెట్టారు. ఈ మార్పులపై శాంసంగ్ స్పందిస్తూ.. 'వివిధ బృందాలను ఒకేచోటికి తీసుకురావడం ద్వారా సంస్థాగత సామర్థ్యాన్ని పెంచేందుకు, మెరుగైన సహకార వాతావరణాన్ని సృష్టించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నాం. వేగంగా అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీ, ఏఐ ఎకోసిస్టమ్‌లో భాగం కావాలనే లక్ష్యంతోనే టెక్సాస్‌కు మారుతున్నాం' అని వివరించింది. ఇది ప్రపంచవ్యాప్త పునర్వ్యవస్థీకరణ కాదని, కేవలం అమెరికాలోని కార్యకలాపాలను ప్రస్తుత వ్యాపార ప్రాధాన్యతలకు అనుగుణంగా మార్చడమేనని స్పష్టం చేసింది.




## ఫేస్‌బుక్ డౌన్.. సేవల్లో ఆకస్మిక అంతరాయం..

ప్రపంచంలో ఎక్కువమంది ఉపయోగించే సోషల్ మీడియా వేదికల్లో ఒకటైన ఫేస్‌బుక్ సేవల్లో అకస్మాత్తుగా అంతరాయం ఏర్పడింది. దాంతో లక్షలాది మంది వినియోగదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు డౌన్‌డిటెక్టర్ వెబ్‌సైట్ వెల్లడించింది. ఫేస్‌బుక్ అంతరాయం కారణంగా చాలామంది వినియోగదారులు తమ ఫేస్‌బుక్ ఖాతాల్లోకి లాగిన్ కాలేకపోయినట్లు వెల్లడించారు. కొందరు లాగిన్ అయినప్పటికీ పోస్టులు చేయడం, ఫొటోలు, వీడియోలను అప్‌లోడ్ చేయడం, న్యూస్ ఫీడ్‌ను చూడడం వంటి ముఖ్యమైన ఫీచర్లు పనిచేయలేదని పేర్కొన్నారు. ఫేస్‌బుక్ మెసెంజర్ సేవల్లో కూడా కొంతమందికి అంతరాయం కలిగింది. మెసేజస్ పంపడం, స్వీకరించడం వంటి సౌకర్యాలు సరిగా పనిచేయకపోవడంతో వినియోగదారులు అసౌకర్యానికి గురయ్యారు. బహుశా సాంకేతిక సమస్యల కారణంగా ఈ అంతరాయం కలిగి ఉండవచ్చని పలువురు భావిస్తున్నారు. ఈ సమస్య భారతదేశంతోపాటు కెనడా, యునైటెడ్ కింగ్‌డమ్, టర్కీ మొదలైన దేశాల్లో కూడా తలెత్తింది. ఆయా దేశాల్లో కూడా ఫేస్‌బుక్ సేవలు నిలిచిపోయాయని ఫిర్యాదులు వచ్చాయి. కాబట్టి ఇది ప్రపంచవ్యాప్తంగా ఏర్పడిన సాంకేతిక సమస్యగా భావిస్తున్నారు.




# ఇంగ్లండ్ తీన్‌మార్.. ఫ్రాన్స్‌కు తప్పని నిరాశ

ఇంగ్లిష్ టీమ్‌దే మూడో స్థానం
సకా హ్యాట్రిక్

మయామి గార్డెన్స్ (యూఎస్): రెండోసారి సాకర్ ప్రపంచకప్ నెగ్గాలన్న కలను నెరవేర్చుకోలేకపోయిన ఇంగ్లండ్ ఈ టోర్నీని విజయంతో ముగించింది. టోర్నీ ఫేవరెట్లలో ఒకటిగా నిలిచినా సెమీస్‌లో అర్జెంటీనా చేతిలో ఓడిన ఆ జట్టు మూడో స్థానం కోసం జరిగిన 'బ్రాంజ్ ఫైనల్' పోరులో గత ఎడిషన్ రన్నరప్ ఫ్రాన్స్‌ను చిత్తుచేసింది. ఆదివారం తెల్లవారుజామున గోల్స్ వర్షంతో తడిసి ముద్దయిన మయామి స్టేడియంలో ఇంగ్లండ్.. 6–4తో ఎంబాపె సేనపై రికార్డు విజయాన్ని సాధించింది. 'త్రీ లయన్స్' స్ట్రైకర్ బుకాయొ సకా (37వ, 45ం1వ, 87వ నిమిషాల్లో) హ్యాట్రిక్ గోల్స్‌తో విజృంభించగా డెక్లాన్ రైస్ (3వ), ఎబ్రి కొన్సా (18వ), జూడ్ బెల్లింగ్‌హామ్ (90ం8వ) తలా ఒకసారి బంతిని నెట్‌లోకి పంపారు. ఇక ఫ్రాన్స్ స్టార్ కిలియన్ ఎంబాపె (48వ, 66వ) మరోసారి డబుల్ ధమాకాతో వరల్డ్‌కప్‌లో రికార్డు గోల్స్ నమోదుచేసినా 'లెస్ బ్లూస్'కు పరాభవం తప్పలేదు. బ్రాడ్లీ బార్కోలా (54వ), ఉస్మాన్ డెంబెలె (90ం6వ) ఇంగ్లండ్ ఆధిక్యాన్ని తగ్గించారు.




### గోల్స్ వర్షం..

ఆట ఆరంభమై ప్రేక్షకులింకా పూర్తిస్థాయిలో తమ సీట్లలోకి రాకముందే ఇంగ్లండ్ గోల్స్ ఖాతా తెరిచింది. ఫస్టాఫ్ అంతా త్రీ లయన్స్‌దే హవా. టోర్నీ ఆసాంతం ప్రత్యర్థి జట్లకు గోల్స్ ఇవ్వకుండా అడ్డుకున్న ఫ్రాన్స్ రక్షణశ్రేణిని ఈ మ్యాచ్‌లో వాళ్లు ఆటాడుకున్నారు. రెగ్యులర్ కెప్టెన్ హ్యారీ కేన్ బెంచ్‌కే పరిమితమవగా తాత్కాలిక సారథిగా వచ్చిన రైస్.. దాదాపు హాఫ్ పిచ్‌లో బంతినందుకుని ప్రత్యర్థి డిఫెన్స్‌ను ఛేదించుకుంటూ బాక్స్ వెలుపలి నుంచే బాల్‌ను నెట్‌లోకి తన్నేశాడు. తొలి గోల్ కొట్టిన జోష్‌లో ఉన్న యూకేకు ఈ అర్సెనల్ మిడ్‌ఫీల్డర్ సూపర్ అసిస్ట్‌తో రెండో గోల్‌లో సాయపడ్డాడు. రైస్ చేసిన కార్నర్ కిక్‌ను కొన్సా హెడర్‌తో గోల్ కొట్టి తన జట్టుకు 2-0 ఆధిక్యాన్ని అందించాడు. ఆ తర్వాత సకా మ్యాజిక్ మొ దలైంది. రష్‌ఫోర్డ్ గోల్ కొట్టే య త్నంలో ఫ్రాన్స్ గోల్‌కీపర్ మైగ్నన్‌తో పాటు ఆ జ ట్టు డిఫెండర్లు అతడిని నిలువరించినా సకా మెరుపు వేగంతో బంతిని వలలోకి నెట్టేశాడు. అదే ఊపులో ఫస్టాఫ్ స్టాపేజ్ టైమ్‌లోనూ గోల్ చేయడంతో తొలి అర్ధభాగంలోనే ఇంగ్లండ్ 4-0తో బ్రేక్‌కు వెళ్లింది. 1930 తర్వాత ఒక మ్యాచ్‌లో బ్రేక్‌కు ముందు 0-4తో ఉండటం ఫ్రాన్స్‌కు ఇదే ప్రథమం.

### పుంజుకున్న ఫ్రాన్స్

ఫస్టాఫ్‌లో తేలిపోయిన ఫ్రాన్స్.. 1958లో బ్రెజిల్ చేతిలో ఓటమి (5-2తో) తర్వాత ఈ టోర్నీలో అతిపెద్ద అపజయం తప్పదా? అని ఆ జట్టు అభిమానులు ఆందోళనపడుతున్న వేళ రెండో అర్ధభాగంలో ఎంబాపె సేన అనూహ్యంగా పుంజుకుంది. 48వ నిమిషంలో కెప్టెన్ ఎంబాపె చేసిన రికార్డు (ఈ టోర్నీలో 21వ గోల్‌తో మెస్సీని అధిగమించాడు)గోల్‌తో ఆ జట్టు ఖాతా తెరిచింది. ఆ తర్వాత ఆరు నిమిషాలకే బార్కోలా.. ఇంగ్లండ్ గోల్‌కీపర్ డీన్ హెండర్‌సెన్‌ను బోల్తా కొట్టిస్తూ గోల్ సాధించాడు. బంతిపై పట్టు దక్కించుకున్న ఫ్రాన్స్‌కు.. 66వ నిమిషంలో ఎంబాపె వరల్డ్‌కప్‌లో 10వ గోల్ (మొత్తంగా 22వది)తో ఇంగ్లండ్ ఆధిక్యాన్ని 4-3కు తగ్గించాడు. అయితే ఫస్టాఫ్‌లో రెండు గోల్స్ చేసిన సకా.. 87వ నిమిషంలో తమకు దక్కిన పెనాల్టీని సద్వినియోగం చేసుకుని హ్యాట్రిక్ గోల్‌ను పూర్తిచేశాడు. ఇక ఇంజూరీ టైమ్‌లో డెంబెలె గోల్‌తో ఆటలో ఉత్కంఠ రేగినా ఆట ముగుస్తుందనగా ఇంగ్లండ్ స్టార్ బెల్లింగ్‌హామ్ చేసిన గోల్‌తో ఆ జట్టు విజయం పూర్తైంది.

### ఎంబాపె రికార్డుల వేట

ఈ మ్యాచ్‌లో రెండు గోల్స్ చేసిన ఎంబాపె టోర్నీలో తన గోల్స్ సంఖ్యను 10కు పెంచుకుని గోల్డెన్ బూట్ రేసులో మెస్సీ (8)ని వెనక్కినెట్టాడు. ఖతార్ ఎడిషన్‌లోనూ ఈ ఘనత సాధించిన ఎంబాపె.. ఈ టోర్నీ చరిత్రలో అత్యధిక గోల్స్ (22) కొట్టిన ఆటగాడిగానూ రికార్డు పుటల్లోకి ప్రవేశించాడు. ఒక టోర్నీలో అత్యధిక గోల్స్ చేసినవారిలో ఎంబాపె.. తన దేశానికే చెందిన జస్ట్ ఫొంటెన్ (1958లో 13), హంగేరి ఆటగాడు సాండొర్ కొక్సిస్ (1954లో 11) తర్వాతి స్థానాల్లో నిలిచాడు. 1966లో విజేతగా నిలిచిన ఇంగ్లండ్.. మూడో స్థానంతో కాంస్యం నెగ్గడం ఇదే మొదటిసారి.

ఫిఫా సెమీస్‌లో అత్యధిక గోల్స్ నమోదైన మ్యాచ్ ఇదే. గతంలో ఫ్రాన్స్ 6-3తో (1958లో) జర్మనీని ఓడించడమే ఇప్పటిదాకా రికార్డు.

వరల్డ్‌కప్ నాకౌట్ మ్యాచ్‌ల్లో హ్యాట్రిక్ కొట్టినవారిలో సర్ జెఫ్ హర్స్ (1966 ఫైనల్‌లో) తర్వాత రెండో ప్లేయర్ సకా.

టోర్నీలో బెల్లింగ్‌హామ్ చేసిన గోల్స్. ఒక ప్రపంచకప్‌లో అత్యధిక గోల్స్ చేసిన ఇంగ్లండ్ ఆటగాడిగా అతడు రికార్డులకెక్కాడు.

# స్పోర్ట్స్

## శాన్వికి రెండు స్వర్ణాలు




తెలంగాణ స్టేట్ సబ్ జూనియర్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో హైదరాబాద్ యంగ్ షట్లర్ నిమ్మ శాన్వి రెడ్డి డబుల్ గోల్డ్ మెడల్స్‌తో సత్తా చాటింది. గర్ల్స్ అండర్15 సింగిల్స్, డబుల్స్ విభాగాల్లో చాంపియన్‌గా నిలిచింది. +వశీస్త్రతీఖుజూష్త్రఅఎ =వటవతీవఅఎవ హైదరాబాద్‌లో ఆదివారం జరిగిన సింగిల్స్ ఫైనల్లో రెండో సీడ్ శాన్వి 15-12, 12-15, 15-12తో కోరుకొండ ల్యోషాపై విజయం సాధించింది. డబుల్స్‌లో శాన్వి-ల్యోషా జోడీ 15-11, 9-15, 15-10తో టాప్ సీడ్ అభా జాదవ్-దియా ఆనంద్ ద్వయంను ఓడించి టైటిల్ సొంతం చేసుకుంది. దీంతో పాటు బెంగళూరులో జరిగే నేషనల్ సబ్ జూనియర్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌ను కూడా శాన్వి ఎంపికైంది.

## రన్నరప్ రిత్విక్



తెలంగాణ గ్రాండ్ మాస్టర్ రాజా రిత్విక్ అంతర్జాతీయ వేదికపై మరోసారి మెరిశాడు. ఫ్రాన్స్‌లోని మెనూయిర్స్‌లో జరిగిన ప్రతిష్టాత్మక మెనూయిర్స్ ఇంటర్నేషనల్ చెస్ చాంపియన్‌షిప్‌లో రన్నరప్‌గా నిలిచి రజత పతకం సొంతం చేసుకున్నాడు. చివరి, తొమ్మిదో రౌండ్‌లో నల్లపావులతో ఆడిన తెలంగాణ కుర్రాడు తన కంటే ఎక్కువ రేటింగ్ ఉన్న ఫ్రాన్స్ గ్రాండ్‌మాస్టర్ లగార్డే మాక్సిమ్‌పై సంచలన విజయం సాధించాడు. మొత్తం 9 రౌండ్లలో 5 విజయాలు, 4 డ్రాలతో 7.0 పా యింట్లతో సంయుక్తంగా అగ్రస్థానంలో నిలిచాడు. భారత్‌కే చెందిన జీఎం రోహిత్ కృష్ణ కూడా ఏడు పా యింట్లు నెగ్గడంతోవిజేతను తేల్చేందుకు టై బ్రేక్‌ను లెక్కించారు. రోహిత్ కృష్ణ మెరుగైన టై బ్రేక్ స్కోరు (43) ఆధారంగా స్వర్ణ పతకాన్ని గెలుచుకోగా, రిత్విక్ (41.5) రజతం అందుకున్నాడు. ఫ్రాన్స్‌కు చెందిన జీఎం ఒమేల్జా ఆర్టెమ్ 6.5 పాయింట్లతో కాంస్య పతకం ఖాతాలో వేసుకున్నాడు.




## కేజీఎఫ్ డైరెక్టర్ హార్రర్ సినిమా.. 418 రిలీజ్ టైం ఫిక్స్

మూవీ లవర్స్‌కు కమర్షియల్ ఎంటర్‌టైనర్లను అందించిన బ్యానర్లలో టాప్‌లో ఉంటుంది మైత్రీ మూవీ మేకర్స్. కానీ ఈ వెంచర్‌లో ఇప్పటివరకు హార్రర్ జోనర్‌లో మాత్రం సినిమా రాలేదు. ఈ సారి మైత్రీ మూవీ మేకర్స్ 418 సినిమాతో హార్రర్ జోనర్‌లోకి తొలిసారి ఎంటరైంది. పతంగ్ సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకున్న ఇంటర్నెట్, సోషల్ మీడియా పర్సనాలిటీ ప్రీతి పగడాల ఈ మూవీలో లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. చరణ్ లక్కరాజు, సూర్య రాజ్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. కీర్తన్ నాదగౌడ డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమాను కేజీఎఫ్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ సమర్పిస్తున్నాడు.వీశీజఱవం తెలుగు హార్రర్ ఫిల్మ్ విడుదల తేదీని ప్రకటించారు. 418 చిత్రాన్ని జులై 31న గ్రాండ్‌గా విడుదలచేస్తున్నట్టు ప్రకటించారు. ముంగురులు తిరిగిన పొడవాటి కురులతో ఉన్న ఓ యువతికూర్చున్న బ్యాక్ లుక్‌ను షేర్ చేయగా.. సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తుంది. దినేశ్ దినకరన్, సినిమాటోగ్రఫర్‌గా పనిచేస్తున్న ఈ చిత్రానికి వెంకీ జీజీ మ్యూజిక్ కంపోజర్‌గా వ్యవహరిస్తున్నాడు.




## అనుభూతినిచ్చే థ్రిల్లర్

'అనగనగా' విజయం తర్వాత ఈటీవీ విన్ సంస్థలో సుమంత్ చేసిన సినిమా 'న్యూటన్స్ థర్డ్ లా'. రాజేశ్ కర్ణ దర్శకుడు. కె.హరీశ్ నిర్మాత. ఈ నెల 31న సినిమా థియేటర్లలో విడుదల కానున్నది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో ఈ సినిమా సాంగ్ లాంచ్ ఈవెంట్‌ని నిర్వహించారు. 'ధమ్ ధమ్..' అంటూ సాగే ఈ పాటను కృష్ణచైతన్య రాయగా, సింజిత్ యర్రమల్లి స్వరపరిచారు. సుమంత్ మాట్లాడుతూ 'ప్రేక్షకులకు కొత్త అనుభూతినిచ్చే థ్రిల్లర్ ఇది. ఈ స్క్రిప్ట్ విన్న వెంటనే ఇందులోని వినయ్, కార్తీక్ పాత్రలు బలంగా ఉండాలని చెప్పా. ఆ పాత్రలు బావుంటే సినిమా బావుంటుంది. ఇప్పుడు విడుదలైన పాట కూడా ఆ పాత్రలపై చిత్రీకరించినదే. ఈ సినిమాలో ప్రతి పాత్రకూ ప్రాధాన్యత ఉంటుంది' అని తెలిపారు. థ్రిల్లర్ జానర్ గురించి ఎవరు మాట్లాడుకున్నా, ఈ సినిమా పేరు మాత్రం తప్పకుండా ప్రస్తావనకు వస్తుందని దర్శకుడు రాజేశ్ కర్ణ నమ్మకంగా చెప్పారు. ఇంకా కె.హరీశ్, వేదవ్యాస్, గౌతమ్, త్రినాథ్‌లతోపాటు ఈటీవీవిన్ ప్రతినిధి సాయికృష్ణ కూడా మాట్లాడారు.

## భగవంతుడికీ భక్తుడికీ జరిగే కథ



'ఇది ఒక మంచి ఫ్యామిలీ సబ్జెక్ట్. ఒక భక్తుడికీ, భగవంతుడికీ మధ్య జరిగే కథ ఇది. దేవుడు దిగిరావాలంటే భక్తి ఎంత ముఖ్యమో ఈ సినిమా చెబుతుంది. ఈసినిమాకు అసలు హీరో వెంకటేశ్వరస్వామి. ఆ పాత్రను రాజేంద్రప్రసాద్ అద్భుతంగా పోషించారు. ఇందులోని ప్రతి పాత్రనూ, ప్రతి పంచ్‌నూ ఆడియన్స్ ఎంజాయ్ చేస్తున్నారు' అని నటుడు శ్రీకాంత్ అన్నారు. ఆయన, లయ జంటగా నటించిన కామెడీ ఎంటర్‌టైనర్ 'మిస్టర్ మిడిల్ క్లాస్'. డా.రాజేంద్రప్రసాద్ కీలకపాత్ర పోషించారు. జి.నాగేశ్వర్‌రెడ్డి దర్శకుడు. చందు నిర్మాత. ఇటీవలే సినిమా విడుదలైంది. ఈ సినిమా సక్సెస్‌మీట్‌ని హైదరాబాద్‌లో నిర్వహించారు. రోజురోజుకీ ఆదరణ పెరుగుతున్నదని దర్శకుడు జి.నాగేశ్వరరెడ్డి చెప్పారు. ఆదరిస్తున్న ప్రేక్షకులకు నిర్మాత చందు ధన్యవాదాలు తెలిపారు. ఇంకా సంగీత దర్శకుడు సాయికార్తీక్, డీవోపీ అంజి, మురళీగౌడ్ కూడా మాట్లాడారు.



## ఇష్టమంటేనే ఇంత కష్టమా..

శ్రీవిష్ణు, మహిమా నంబియార్ జంటగా నటిస్తున్న పీరియడ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'కామ్రేడ్ కళ్యాణ్'. జానకిరామ్ మారెళ్ల దర్శకుడు. వెంకటకృష్ణ కర్నాటి, సీతా కర్నాటి నిర్మాతలు. కోన వెంకట్ సమర్పకుడు. సినిమా నిర్మాణ దశలో ఉన్నది. ప్రమోషన్స్‌లో భాగంగా ఈసినిమా నుంచి రెండో పాటను మేకర్స్ విడుదల చేశారు. 'ఇంత ఇష్టమా.. ఇంత ఇష్టమా.. పొంగిపోతున్నా ఈ ఒక్కమాటకీ.. ఇష్టమంటేనే ఇంత కష్టమా.. లొంగిపోతున్నా నీ పిచ్చిప్రేమకీ..' అంటూ సాగే ఈ లవ్ మెలొడీని భాస్కరభట్ల రవికుమార్ రాయగా, విజయ్ బుల్గానిన్ స్వరపరిచారు. రామ్ మిర్యాల, లిప్సిక ఆలపించారు. హీరోలోని నిస్వార్థమైన ప్రేమకు మెస్మరైజ్ అయిన హీరోయిన్ భావోద్వేగానికి లోనవుతూ పాడిన పాట ఇదని సాహిత్యం వింటే అర్థమవుతున్నది. ఈపాటలో శ్రీవిష్ణు, మహిమా నంబియార్‌ల కెమిస్ట్రీ యువతను ఆకట్టుకుంటుందని మేకర్స్ చెబుతున్నారు. 1992 నాటి ఆంధ్ర-ఒడిశా సరిహద్దు ప్రాంత నేపథ్య కథాంశంతో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో రాధిక శరత్‌కుమార్, షైన్ టామ్ చాకో, ఉపేంద్ర లిమాయే ఇతర పాత్రధారులు. ఈ చిత్రానికి కెమెరా: సాయిశ్రీరామ్, నిర్మాణం: స్కంద వాహన మోషన్ పిక్చర్స్ ఎల్ఎల్‌పీ.

## ఆ హీరోతో అనుపమ విడిపోయిందా? మరేంటి ఇది



సినిమా ఇండస్ట్రీలో ప్రేమ, డేటింగ్, పెళ్లి, బ్రేకప్, విడాకులు లాంటి మాటలు ఎక్కువగా వినిపిస్తుంటాయి. హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ గురించి కొన్నాళ్ల క్రితం ప్రేమ వార్తలు వైరల్ అయ్యాయి. తమిళ హీరో ధ్రువ్ విక్రమ్‌తో డేటింగ్ చేస్తుందనే టాక్ వినిపించింది. కానీ ఇప్పుడు అతడికి బ్రేకప్ చెప్పేసిందా అని సందేహం కలుగుతోంది. అనుపమ పెట్టిన తాజా పోస్ట్ దీనికి కారణం. స్వతహాగా మలయాళీ అయినప్పటికీ తెలుగులోనూ మంచి క్రేజ్ తెచ్చుకున్న అనుపమ.. తమిళంలోనూ పలు మూవీస్ చేసింది. అయితే 'బైసన్' చేస్తున్న టైంలో హీరోహీరోయిన్లు అయిన ధ్రువ్ విక్రమ్, అనుపమ మధ్య నిజ జీవితంలో ప్రేమ పుట్టిందనే టాక్ బయటకు వచ్చింది. అందుకు తగ్గట్లే కొన్ని వ్యక్తిగత ఫొటోలు కూడా సోషల్ మీడియాలో కనిపించాయి. అయితే ఇది నిజమా కాదా అనే సంగతి పక్కనబెడితే లేటెస్ట్‌గా అనుపమ.. బ్రేకప్ తర్వాత తనకు స్వాతంత్ర్యం వచ్చిందనే అర్థం వచ్చేలా ఓ క్యాప్షన్ పెట్టింది. ఫొటోలు పోస్ట్ చేసినందుకు సారీ చెబుతూ.. ఇది పెట్టేముందు ఎవరి అనుమతి అడగాల్సిన అవసరం లేకపోయిందని, వీటికి బ్యాక్ గ్రౌండ్ సాంగ్ సెలక్షన్ కోసం, ఇంకెవరో క్యాప్షన్ పెడతారని ఎదురుచూడటం లాంటివేం లేవని అనుపమ క్యాప్షన్ పెట్టింది. ఇక మరో పోస్టులో.. ఈ రోజు ప్రశాంతత నన్ను చేరుకుంది. ఒకప్పుడు నాదేనని మరిచిపోయిన జీవితాన్ని మరోసారి ప్రేమించడం ప్రారంభించా. మీ అందరినీ నేను ఎంతో ప్రేమిస్తున్నా. ఇకపై నా జీవితం పూర్తిగా నాదే అని రాసుకొచ్చింది. దీంతో అనుపమ బ్రేకప్ రూమర్స్ నిజమేనా అని మాట్లాడుకుంటున్నారు. అనుపమ సినిమాల విషయానికొస్తే.. ఈ మధ్యే 'మరీచిక', లాక్ డౌన్ లాంటి సినిమాలతో వచ్చింది గానీ ఫ్లాప్స్ ఎదుర్కొంది. ప్రస్తుతం శర్వానంద్ సరసన 'భోగి' మూవీ చేస్తోంది. ఇది ఆగస్టులో థియేటర్లలో రిలీజ్ కానుంది.


Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967